


## ధర్మ పరిరక్షణే మన లక్ష్యం కావాలి

- సనాతన ధర్మం కేవలం మతం కాదు.. అదొక గొప్ప జీవన విధానం
- మఠాధిపతి యోగానంద సరస్వతి


# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

ఆదివారం | 19 ఏప్రిల్ 2026 | 11 పేజీలు




# కుమ్రంభీం ప్రాజెక్టుకు బీటలు

ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాకే తలమానికమైన 'అడ' (కుమ్రం భీం) జలాశయం ప్రస్తుతం మనుగడ కోసమే పోరాడుతోంది. ఒకవైపు ఎండ తీవ్రతకు నీటి మట్టం డెడ్‌స్టోరేజీకి చేరువవుతుంటే, మరోవైపు ఆనకట్టకు ఏర్పడిన భారీ పగుళ్లు ప్రాజెక్టు భద్రతను ప్రశ్నార్థకంగా మార్చుతున్నాయి. 45,500 ఎకరాలకు సాగునీరందించాల్సిన ఈ ప్రాజెక్టు, అధికారుల నిర్లక్ష్యం వల్ల నేడు కేవలం 5 వేల ఎకరాలకు కూడా నీరివ్వలేని దుస్థితికి చేరింది. కట్ట కుంగిపోకుండా మూడేళ్లుగా ప్లాస్టిక్ కవర్లతో కాలక్షేపం చేస్తున్నారే తప్ప, శాశ్వత మరమ్మతులకు మోక్షం కలగడం లేదు. రానున్న వర్షాకాలం నాటికి ఈ కట్ట వరద తాకిడిని తట్టుకుంటుందా? లేదా? అనే భయం జిల్లా ప్రజలను వెన్నాడుతోంది. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం సమీపంలోని కుమ్రం భీం ప్రాజెక్టు అడుగంటిపోతున్నది. 45,500 వేల ఎకరాలకు సాగునీరందించే లక్ష్యంతో నిర్మించిన ఈ ప్రాజెక్టు సామర్థ్యం 10 టీఎంసీలు కాగా, ప్రస్తుతం రెండు టీఎంసీల నీరు మాత్రమే ఉన్నది. ఎండలు మరింత ముదిరితే డెడ్‌స్టోరేజీకి చేరుకునే అవకాశముండగా, తాగు నీటికి సైతం ఇబ్బందులు తలెత్తే అవకాశమున్నది.

- ప్రాజెక్టులో అడుగంటిన నీరు
- ఆందోళనలో అన్నదాత!
- ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 10 టీఎంసీలు..
- నిల్వ ఉన్నది కేవలం 2 టీఎంసీలే!
- మూడేళ్లుగా పగుళ్లతో 'అడ' జలాశయం సావాసం
- పాలిథిన్ కవర్లే ప్రాజెక్టుకు రక్షణ కవచాలా?
- మరమ్మతులకు నిధుల కరువు
- రూ. 5 కోట్ల నివేదికపై స్పందించని సర్కారు
- ముదురుతున్న ఎండలు..
- ముంచుకొస్తున్న తాగునీటి ఎద్దడి
- తాగు, సాగు నీటికి ఇబ్బందులు తప్పవని ప్రజలు, రైతుల ఆందోళన

10

## తెలంగాణపై విషం



10

- అవమానకర వ్యాఖ్యలు చేయడం తగదు
- ప్రధాని మోదీ, ఎంపీ తేజస్వీ క్షమాపణ చెప్పాలి
- మాజీ మంత్రి జోగు రామన్న డిమాండ్
- మోదీ, తేజస్వీ దిష్టిబొమ్మలు దహనం

## నారీ శక్తికి కాంగ్రెస్ ద్రోహం



6

- మహిళా బిల్లు వీగిపోవడం చీకటి రోజు
- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ధ్వజం

## ఫేస్ రికగ్నిషన్ కష్టాలకు చెక్

ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీల హాజరు నమోదు కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఫేస్ అథెంటికేషన్' (ముఖం గుర్తింపు) ప్రక్రియ, క్షేత్రస్థాయిలో సాంకేతిక సవాళ్లను ఎదుర్కొంటోంది. సరైన వెలుతురు లేకపోవడం లేదా ముఖం సరిగ్గా గుర్తింపు రాకపోవడంతో ఎంతోమంది కూలీలు పని ప్రదేశానికి వచ్చినా, హాజరు పడక నిరాశతో వెనుదిరగాల్సిన పరిస్థితి ఉండేది. ఈ సమస్యకు కుమ్రంభీం జిల్లా జైనూర్ మండలం జామిని గ్రామంలోని ఫీల్డ్ అసిస్టెంట్ బాబు, ఒక వినూత్న పరిష్కారాన్ని కనుగొని అందరినీ ఆశ్చర్యపరిచారు. సాంకేతిక సమస్య వల్ల కూలీలు ఇబ్బంది పడకూడదని భావించిన ఫీల్డ్ అసిస్టెంట్ బాబు ముఖం సరిగ్గా కెమెరాలో రికార్డు కాని కూలీల ముఖాలకు 'టాల్కం పౌడర్'ను అప్లై చేయడం ప్రారంభించారు.

- ఉపాధి కూలీల ముఖాలకు 'పౌడర్' పూత!
- ఉపాధి హామీ హాజరులో సాంకేతిక సమస్యలకు చెక్ పెట్టిన ఫీల్డ్ అసిస్టెంట్..
- ముఖం గుర్తింపు రాక ఇబ్బందిపడుతున్న ఉపాధి హామీ కూలీలకు వినూత్న పరిష్కారం
- 'టాల్కం పౌడర్' ట్రిక్‌తో హాజరు...
- వినూత్న ఆలోచనతో అందరి ప్రశంసలు అందుకుంటున్న జైనూర్ మండల సిబ్బంది..



10

### మంత్రి సీతక్కపై అసత్య
## ఆరోపణలు సహించేది లేదు

11

- ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట
- ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఘాటు వ్యాఖ్యలు
- అంగన్‌వాడీలకు సెల్‌ఫోన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే
- బీఆర్ఎస్ నాయకులపై ఎమ్మెల్యే విమర్శల వర్షం..



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అంగన్‌వాడీ టీచర్ల పాత్ర కీలకమని, అటువంటి వారిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.

# వాహనదారులు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి





- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
- 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా డ్రైవర్లకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించిన యంత్రాంగం
- ప్రయాణంలో హెల్మెట్, సీటు బెల్టు తప్పనిసరి
- మద్యం సేవించి వాహనం నడిపితే లైసెన్స్ రద్దు.
- మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు
- రహదారి భద్రతపై కలెక్టర్ హెచ్చరిక..

**మంచిర్యాల, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**
వాహనదారులు రహదారి భద్రతా నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వేంపల్లిలో గల జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయ ఆవరణలో అరైవ్ అలైవ్‌లో భాగంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి జిల్లా రవాణా అధికారి సిహెచ్. రంజిత్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అరైవ్ అలైవ్ లో భాగంగా ఆటో, లారీల డ్రైవర్లకు వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో దాదాపు 200 మంది డ్రైవర్లకు పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి మందులు, కంటి అద్దాలు అందించడం జరిగిందని తెలిపారు. రోడ్లపై ప్రయాణించే సమయంలో రక్షణ ముఖ్యమని, ప్రతి వాహనదారుడు లైసెన్స్ కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులో ప్రయాణించేవారు సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. వాహనం నడిపే సమయంలో వేగ పరిమితి అనుసరించాలని, మద్యం సేవించి, మొబైల్ మాట్లాడుతూ వాహనం నడపకూడదని తెలిపారు. ప్రజల రక్షణలో భాగంగా వాహనదారులు ఎలాంటి కంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని, వాహనాలు నడిపే వారికి కంటిచూపు అత్యవసరమని, కంటి పరీక్షలు నిర్వహించిన వారిలో అవసరం ఉన్నవారికి శస్త్రచికిత్స చేయడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు ప్రమాదం అంటే ఒక కుటుంబానికి జరిగే ప్రమాదమని తెలిపారు. జిల్లాలో రహదారులపై లైట్లు, బ్లైండ్ స్పాట్లను గుర్తించి తగు ఏర్పాట్ల చేయడం జరుగుతుందని, సిగ్నల్ వ్యవస్థలను ఏర్పాటు చేసి వాహనాలను నియంత్రించడం జరుగుతుందని తెలిపారు. అనుభవానికి, ప్రమాదానికి సంబంధం లేదని, వాహనం నడిపి సమయంలో ఏకాగ్రతతో నడపాలని తెలిపారు. ప్రతి వాహనానికి సంబంధించి ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, రాంగ్ రూట్ లో వాహనం నడపకూడదని తెలిపారు. తనిఖీలలో మద్యం సేవించి వాహనం నడుపుతూ దొరికినట్లైతే సంబంధిత వాహనదారుడి లైసెన్స్ సస్పెండ్ చేయడం జరుగుతుందని, 18 సంవత్సరాల వయస్సు నిండని వారు వాహనాలు నడపకూడదని, ఒకవేళ నడిపినట్లయితే వారి తల్లితండ్రుల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అతివేగం చాలా ప్రమాదమని, వేగం పరిమితిలో ఉండి నిబంధనలు పాటించినట్లయితే గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వృత్తిని నమ్ముకున్న వడ్రంగుల ఆవేదన

- వర్క్‌షాపులకు అనుమతి ఇవ్వాలని డీఎఫ్‌ఓకు వినతి
- కలప ఆధారిత వృత్తిలో ఉన్నవారి ఇక్కట్లు
- ఇళ్ల వద్ద ఫర్నిచర్ తయారీపై ఆంక్షలు..
- అనుమతులు లేక ఉపాధి కోల్పోతున్న వైనం
- ఉన్నతాధికారులతో (పీసీసీఎఫ్) మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన ఆదిలాబాద్ డీఎఫ్ఓ



**బోథ్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**
దశాబ్ద కాలంగా వడ్రంగి వృత్తినే నమ్ముకున్న కుటుంబాలు నేడు ఉపాధి లేక వీధిన పడే పరిస్థితి నెలకొంది. మండల కేంద్రంలో వర్క్‌షాపుల నిర్వహణకు సరైన అనుమతులు లేవనే సాకుతో అధికారులు పనులు అడ్డుకుంటుండటంతో, వృత్తిని నమ్ముకున్న వడ్రంగులు ఆందోళన చెందుతున్నారు. తమ గోడును వెళ్లబోసుకునేందుకు బోథ్ మండలానికి చెందిన పలువురు వడ్రంగులు శనివారం ఆదిలాబాద్‌లోని డీఎఫ్ఓ కార్యాలయానికి క్యూ కట్టారు. దశాబ్దాలుగా వడ్రంగి వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న తమకు, వర్క్‌షాపుల నిర్వహణకు అనుమతులు మంజూరు చేయాలని బోథ్ మండల కేంద్రానికి చెందిన వడ్రంగులు కోరారు. ఈ మేరకు శనివారం ఆదిలాబాద్ జిల్లా అటవీ శాఖాధి కారి (డీఎఫ్ఓ) కార్యాలయానికి వెళ్లి తమ సమస్యను వివరిం చారు. ఈ సందర్భంగా వడ్రంగులు మాట్లాడుతూ, తాము గత పదేళ్లుగా వడ్రంగి పనిని వృత్తిగా చేపట్టి, ఆ పనుల ద్వా రానే తమ కుటుంబాలను పోషించుకుంటున్నామని తెలిపా రు. అయితే, మండల కేంద్రంలో సరైన అనుమతులు లేవనే సాకుతో, ఇళ్ల వద్ద ఫర్నిచర్ పనులు చేసుకోకుండా అధికారు లు అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నైపుణ్యం ఉన్నా, అధికారిక అనుమతులు లేకపోవడంతో తాము ఉపాధి కోల్పోతున్నామని, నిత్యం ఇబ్బందులు పడుతున్నా మని పేర్కొన్నారు. తమ గోడును విన్న డీఎఫ్ఓ, వడ్రంగుల పరిస్థితిని సానుభూతితో పరిశీలించారు. ఈ అంశంపై ప్రాథమిక సమాచారాన్ని సేకరించిన ఆయన, జిల్లా స్థాయిలో పరిష్కారం సాధ్యం కాని పక్షంలో, ఈ విషయాన్ని పీసీసీఎఫ్ దృష్టికి తీసుకెళ్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వడ్రంగులు పాలికి రమేష్, అల్లి శంకర్, ఉప్పుల దాసు, రూపేష్, వేణు పాల్గొన్నారు.



## బోథ్‌కు అదనపు 'ఇందిరమ్మ'
# ఇళ్లు మంజూరు చేయాలి

**మంత్రి పొంగులేటిని కలిసి వినతిపత్రం అందజేసిన బోథ్ కాంగ్రెస్ నేతలు**
**నియోజకవర్గంలో అర్హులైన పేదలకు గృహ వసతి కల్పించాలని కోరిన ఆడే గజేందర్**
**ప్రతిపాదనలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి శ్రీనివాస్‌రెడ్డి హామీ**

**బోథ్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**
బోథ్ నియోజకవర్గానికి అదనపు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల్ చారితో కలిసి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ కోరారు. బోథ్ నియోజకవర్గ ప్రజల గృహ సమస్యలను పరిష్కరించేందుకు అదనపు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు అవసరమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పేద, అవసరమైన కుటుంబాలు ఇంకా ఇళ్ల కోసం ఎదురు చూస్తున్నాయని, వారికి గృహ వసతి కల్పించడం అత్యవసరమని మంత్రికి వివరించారు. ముఖ్యంగా అర్హులైన లబ్ధిదారులకు అదనపు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. బోథ్ నియోజకవర్గానికి సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, మాజీ బోథ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరసింహదాస్, మాజీ ప్యాక్స్ డైరెక్టర్ చట్ల ఉమేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, యువ నాయకుడు అలపాటి అచ్యుతానంద రెడ్డి, యండి సద్దాం, హీరా సింగ్, రాహిల్ తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో అంకితభావం, బాధితులతో గౌరవప్రదమైన ప్రవర్తన







- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- జిల్లా పోలీసు సిబ్బందితో సెట్ కాన్ఫరెన్స్..
- ప్రతి ఒక్కరూ యూనిఫాం ధరించి, నిజాయితీతో విధులు నిర్వర్తించాలని కఠిన ఆదేశాలు
- సిబ్బంది సంక్షేమంపై శ్రద్ధ.. త్వరలో హెల్త్ క్యాంప్

**ఆదిలాబాద్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం):**
జిల్లా పోలీసు యంత్రాంగాన్ని మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దే దిశగా, పోలీసు సిబ్బంది విధుల్లో ఎటువంటి అలసత్వం వహించకూడదని, అంకితభావంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం 10:30 గంటలకు జిల్లా పోలీసు అధికారులతో ఆయన సెట్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. సుమారు 30 నిమిషాల పాటు కొనసాగిన ఈ సమావేశంలో ఎస్పీ పలు కీలక సూచనలు చేస్తూ, ప్రజల భద్రతే ధ్యేయంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది విధుల్లో ఉన్నప్పుడు తప్పనిసరిగా యూనిఫాం ధరించాలని, ఎల్లప్పుడూ క్రమశిక్షణతో కూడిన ప్రవర్తనను కలిగి ఉండాలని ఆదేశించారు. ముఖ్యంగా పోలీస్ స్టేషన్లకు వచ్చే బాధితుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను సానుకూల దృక్పథంతో వినేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించి, స్టేషన్ల నిర్వహణ సక్రమంగా ఉండాలని ఆదేశించారు. ఇటీవల జిల్లాలో నిర్వహించిన వివిధ బందోబస్తులను సిబ్బంది సమర్థవంతంగా నిర్వహించి, విజయవంతం చేసినందుకు ఎస్పీ అభినందించారు. ముఖ్యంగా 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణలో పోలీసులు చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. గంజాయి రవాణా, రేషన్ బియ్యం అక్రమ రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలపై నిఘాను మరింత పెంచాలని, వీటిని అరికట్టేందుకు సమాచారం అందించే సిబ్బందిని ప్రోత్సహిస్తూ నగదు బహుమతులు అందిస్తామని ప్రకటించారు. అలాగే, బహిరంగ మద్యపానాన్ని అరికట్టాలని, కోర్టు డ్యూటీ అధికారుల పనితీరును వారం వారం పర్యవేక్షించి, నేరస్తులకు కఠిన శిక్షలు పడేలా చూడాలని స్పష్టం చేశారు. ఎండాకాలం తీవ్రత దృష్ట్యా, విధుల నిర్వహణలో ఉన్న సిబ్బంది ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. తగినంత నీరు తీసుకోవడం, ఎండ వేడిమి నుంచి రక్షణ పొందడం వంటి చర్యలు చేపట్టాలన్నారు. సిబ్బందికి వారాంతపు సెలవులు సక్రమంగా అందేలా చూడాలని అధికారులను ఆదేశించిన ఎస్పీ, త్వరలోనే సిబ్బంది కోసం ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. సమాజ భద్రత శ్రేయస్సు కోసం పోలీసు వ్యవస్థ నిరంతరం అప్రమత్తంగా, ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.



# 7 రోజుల సంక్షేమ వారాన్ని
# సమర్ధవంతంగా అమలు చేయాలి

**కలెక్టర్ల వీడియోకాన్ఫరెన్సులో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**



**మంచిర్యాల, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు 7 రోజుల పాటు సంక్షేమ వారాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంక్షేమ శాఖల అధికారులతో సంక్షేమ వారం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలలో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ గురుకులాలలో, విద్యాలయాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు క్విజ్, విద్య విశ్లేషణ, చిత్రలేఖనం, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని, వసతి గృహాలలో మరమ్మత్తు పనులను చేపట్టాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి వసతులపై చర్చించాలని సూచించారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని, వేసవి శిబిరం, బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలని, రైతు రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈనెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు 7 రోజుల పాటు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని 102 ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ గురుకులాలలో, వసతి గృహాలలో వంటగది, పారిశుద్ధ్యం, మరమ్మత్తు పనులు చేపడుతామని, విద్యార్థులకు వివిధ విభాగాలలో పోటీలు నిర్వహిస్తామని, స్కిల్ డెవలప్మెంట్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. వేసవి శిబిరాలు, బడిబాట కార్యక్రమాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపడతామని, రైతుల రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేసేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, గృహ నిర్మాణ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అదృశ్యమైన యువకుడిని
## ఇంటికి చేర్చిన పోలీసులు

**ముథోల్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం):** ఛిన్నమైన మనసుతో ఆవేదన చెందుతున్న ఒక కుటుంబంలో ఇప్పుడు ఆనందం వెల్లివిరిసింది. అదృశ్యమైన తమ కుమారుడిని పోలీసులు సురక్షితంగా వెతికి తీసుకురావడంతో ఆ కుటుంబ సభ్యుల ఆనందానికి అవధులు లేవు. నిర్మల్ జిల్లా ముథోల్ మండలం దేగాం గ్రామానికి చెందిన 28 ఏళ్ల ఉల్లెంగుల మహేందర్ అనే యువకుడు, మద్యపాన వ్యసనానికి బానిసై కొద్దిరోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయాడు. తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు భైంసా రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు అప్రమత్తమయ్యారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు, భైంసా రూరల్ పోలీసులు రంగంలోకి దిగారు. కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎస్సై సుప్రియ నేతృత్వంలోని బృందం, యువకుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంతో పాటు, పలు కోణాల్లో విచారణ జరిపి, అదృశ్యమైన మహేందర్ ఆచూకీని చాకచక్యంగా కనిపెట్టారు. సురక్షితంగా ఉన్న యువకుడిని గుర్తించిన పోలీసులు, అతడిని క్షేమంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి, బాధితులకు భరోసా కల్పించడంలో పోలీసులు చూపిన పనితీరుపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

# మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు

- తల్లిదండ్రులకు ఎస్పీ జానకి షర్మిల హెచ్చరిక
- నిర్మల్ జిల్లా కేంద్రంలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు
- పట్టుబడ్డ మైనర్లకు ప్రత్యేక కౌన్సెలింగ్..
- వాహనదారుల తల్లిదండ్రులపై కేసులు తప్పవని స్పష్టం చేసిన జిల్లా ఎస్పీ
- వేసవి సెలవుల దృష్ట్యా పిల్లల కదలికలపై తల్లిదండ్రులు ప్రత్యేక నిఘా ఉంచాలని సూచన



**నిర్మల్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం):** రోడ్డు భద్రతను పణంగా పెడుతూ మైనర్లు వాహనాలు నడపడం తీవ్రమైన నేరమని, దీనిని ఉపేక్షించే ప్రసక్తే లేదని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల హెచ్చరించారు. జిల్లా కేంద్రంలో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా పోలీసులు చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. ఈ సందర్భంగా ఎస్పీ జానకి షర్మిల వారిని పిలిపించి, వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. మైనర్లు వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలను ఎస్పీ వారికి క్షుణ్ణంగా వివరించారు. చిన్న వయసులో ట్రాఫిక్ నిబంధనలు తెలియక, అతివేగంతో వాహనాలు నడపడం వల్ల తమ ప్రాణాలకే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదం వాటిల్లుతుందని ఆమె హెచ్చరించారు. వాహనాలపై నియంత్రణ లేకపోవడం వల్ల జరిగే రోడ్డు ప్రమాదాల్లో మైనర్లు తీవ్రంగా గాయపడటమో లేదా ప్రాణాలు కోల్పోవడమో జరుగుతోందని, ఈ విషయాన్ని యువత గుర్తించాలని ఆమె సూచించారు. కేవలం పిల్లలకే కాకుండా, వారి తల్లిదండ్రులకు కూడా ఎస్పీ గట్టి హెచ్చరికలు జారీ చేశారు. 18 ఏళ్ల లోపు పిల్లలకు వాహనాలు ఇచ్చి పంపించే తల్లిదండ్రులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని, ఇకపై మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే, ఆ వాహన యజమానులైన తల్లిదండ్రులపై కఠినంగా కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. బాధ్యత గల పౌరులుగా పిల్లలకు సరైన మార్గనిర్దేశం చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైనే ఉందని ఆమె గుర్తు చేశారు. ప్రస్తుతం వేసవి సెలవులు నడుస్తున్న నేపథ్యంలో పిల్లలు గంటల కొద్దీ రోడ్లపై తిరుగుతున్నారని, ఈ క్రమంలో తల్లిదండ్రులు తమ పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారు? వాహనం తీసుకువెళ్తున్నారా? లేదా? అనే విషయాలను ఎప్పటికప్పుడు గమనించుకోవాలని ఎస్పీ సూచించారు. పిల్లల భద్రత విషయంలో నిర్లక్ష్యం వహిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ సమ్మయ్య, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## హిందూ సమ్మేళనం సందర్భంగా
## తాండూర్‌లో బైక్ ర్యాలీ

**తాండూర్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)** తాండూర్ మండల కేంద్రంలో హిందూ సమ్మేళనం సందర్భంగా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కిష్టంపేట హనుమాన్ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రారంభమైన ఈ ర్యాలీ ప్రధాన వీధుల గుండా కొనసాగింది. భక్తాంజనేయ ఆలయం కూడలి నుంచి సర్వీసు రోడ్డు మీదుగా ఐబీ పురవీధుల గుండా సుమంగళి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే సభ స్థలం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. పలు గ్రామాల నుంచి ప్రజలు హిందూ సమ్మేళనానికి భారీగా తరలివచ్చారు. తాండూర్ మండల కమిటీ నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు, యువత, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం

**ఆదిలాబాద్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)** వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆయన శనివారం ఆదిలాబాద్ లోని కెఆర్‌కె కాలనీలో ఏర్పాటుచేసిన జనతా చలివేంద్రాన్ని ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ తమవంతుగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. జిల్లాలో పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని కోరారు.



## గ్రామాల్లో సమస్యలు
## తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

**కుభీర్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)** మండలంలోని అన్ని గ్రామాల్లో వేసవికాలం దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. శనివారం మండలంలోని జంగం గ్రామపంచాయతీలోని షేగ్రిగెషన్ షెడ్డు, అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి మాట్లాడారు. గ్రామంలో ఎప్పటికప్పుడు గ్రామాన్ని పరిశీలించి గ్రామంలో ఉన్న సమస్యలను సిసి రోడ్లు మురికి కాలువలు పరిశుభ్రంగా ఉంచేలా చూడాలన్నారు. అదేవిధంగా నర్సరీలో పెంచే మొక్కలకు ప్రతిరోజు నీళ్లు పట్టేలా చూడాలని తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ లో ఉన్న పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ గ్రామస్తులు తదితరులున్నారు.



# ప్రయాణికుల కోసం అంబలి కేంద్రం పంపిణీ ప్రారంభం




**రెబ్బెన, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండల కేంద్రంలోని బస్ స్టాప్ వద్ద ఇందిరానగర్ శ్రీ కనక దుర్గాదేవి స్వయంభూ శ్రీ మహంకాళీ దేవస్థాన ప్రధాన అర్చకులు దేవార వినోద్ స్వామి ఆధ్వర్యంలో అంబలి కేంద్రాన్ని ప్రారంభించారు. రెబ్బెన తహసీల్దార్ సూర్య ప్రకాష్, ఎస్సై వెంకట కృష్ణ అంబలి పంపిణీ ని ప్రారంభించారు. గత 8 సంవత్సరాలుగా దేవార వినోద్ స్వామి నిస్వార్థంగా ప్రజలకు ఎన్నో రకాల సేవలు చేస్తు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ప్రతి ఏటా వేసవిలో మూడు నెలలు అంబలి పంపిణీ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. వేసవిలో ప్రయాణికులకు అంబలి పంపిణీ చేయడం ద్వారా కొంత ఉపశమనం కలుగుతుందన్నారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు దేవార వినోద్ స్వామిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో రెబ్బెన ప్రజా ప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల కట్టడిలో బ్యాంకుల పాత్ర కీలకం



- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- మ్యూల్ అకౌంట్లపై ప్రత్యేక నిఘా
- నకిలీ పత్రాల గుర్తింపులో అప్రమత్తంగా ఉండాలి
- ఆర్థిక నేరాలకు గురైతే 1930కి కాల్ చేయండి

**ఆదిలాబాద్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం):** జిల్లాలో రోజురోజుకూ పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టడంలో, ఆర్థిక లావాదేవీలకు కేంద్ర బిందువులైన బ్యాంకుల సహకారం ఎంతో కీలకమని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ స్పష్టం చేశారు. స్థానిక పోలీసు ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో జిల్లాలోని అన్ని జాతీయ బ్యాంకుల మేనేజర్లు, అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సైబర్ నేరస్తుల చేతిలో అమాయకులు చిక్కుకోకుండా ఉండేందుకు బ్యాంకులు అనుసరించాల్సిన వ్యూహాలపై ఆయన దిశానిర్దేశం చేశారు. సైబర్ నేరగాళ్లు అమాయకులను ఆశ చూపి, వారి పేరిట 'మ్యూల్ అకౌంట్స్' సృష్టించి మోసాలకు పాల్పడుతున్నారని ఎస్పీ హెచ్చరించారు. ముఖ్యంగా విద్యార్థులు, మహిళలే ఈ నేరాలకు ఎక్కువ బాధితులవుతున్నారని పేర్కొన్నారు. కరెంట్ అకౌంట్లు జారీ చేసేటప్పుడు బ్యాంకర్లు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, నకిలీ పత్రాలతో ఖాతాలు తెరిచే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి అనుమానాస్పద లావాదేవీలు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. బ్యాంకుల భద్రతపై ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించారు. అత్యాధునిక సాంకేతికతను వినియోగించుకుంటూ బ్యాంకుల వద్ద హై-సెక్యూరిటీ పద్ధతులు పాటించాలన్నారు. మోషన్ సెన్సార్లు, సీసీటీవీ కెమెరాల ఏర్పాటుతో పాటు, అలారం వ్యవస్థ నిరంతరం పని చేసేలా ఎప్పటికప్పుడు సెల్ఫ్ ఆడిట్ నిర్వహించుకోవాలన్నారు. భద్రతా అంశాలలో ఎటువంటి జాప్యం వహించకూడదని స్పష్టం చేశారు. సైబర్ నేరాల బారిన పడి డబ్బు పోగొట్టుకున్న వారు ఎటువంటి ఆందోళన చెందకుండా వెంటనే '1930' నంబర్‌ను సంప్రదించాలని ఎస్పీ సూచించారు. ఫిర్యాదు అందిన వెంటనే, పోలీసుల ప్రత్యేక సైబర్ క్రైమ్ బృందం రంగంలోకి దిగి, నిందితుల అకౌంట్లను ఫ్రీజ్ చేసి, బాధితుల సొమ్మును తిరిగి ఇప్పించేందుకు ప్రయత్నిస్తుందని వివరించారు. కోర్టు ఉత్తర్వుల అమల్లోనూ బ్యాంకులు సహకరించాలని కోరారు. సమిష్టి కృషితోనే ప్రజల ఆర్థిక భద్రతను కాపాడగలమని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, టూటౌన్ సీఐ నాగరాజు, షజూరా ఇన్‌స్పెక్టర్ ప్రేమ్ కుమార్, బ్యాంకుల మేనేజర్లు, అధికారులు పాల్గొన్నారు.





## దండేపల్లిలో బీజేపీ శ్రేణుల ఆందోళన

**దండేపల్లి, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం):** పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు (131వ సవరణ బిల్లు) ఆమోదం పొందకుండా విపక్ష కాంగ్రెస్ పార్టీ ఉద్దేశపూర్వకంగా అడ్డుకుందని, ఇది మహిళల పట్ల ఆ పార్టీకి ఉన్న ద్వేషాన్ని సూచిస్తోందని బీజేపీ నాయకులు ఆరోపించారు. ఈ క్రమంలో బిల్లు వీగిపోవడానికి కారణమైన కాంగ్రెస్ పార్టీ వైఖరిని నిరసిస్తూ, శనివారం దండేపల్లిలో బీజేపీ శ్రేణులు భారీ నిరసన చేపట్టారు. పార్టీ మండల అధ్యక్షుడి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, బీజేపీ కార్యకర్తలు పట్టణంలోని ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశంలో మహిళా సాధికారతను అడ్డుకుంటూ, కుట్రపూరిత రాజకీయాలకు పాల్పడుతున్నారని వారు నినాదాలు చేశారు. పార్లమెంటు వేదికగా ఆ పార్టీ తీసుకున్న నిర్ణయం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, మహిళల హక్కులను కాలరాసే విధంగా ఉందని మండిపడ్డారు. నిరసనకారులు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేస్తూ, మహిళల పట్ల కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న తీరును తీవ్రంగా ఖండించారు. రాజకీయ లబ్ధి కోసం దేశ ప్రయోజనాలను పణంగా పెడుతోందని నాయకులు ఆరోపించారు. బిల్లు వీగిపోవడంతో మహిళలకు తీరని అన్యాయం జరిగిందని, దీనికి కాంగ్రెస్ పార్టీ బాధ్యత వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాజయ్య, పతిపాక సంతోష్, కిషన్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, బుచ్చన్న, అశోక్, శంకరయ్య, సుధీర్, కార్యకర్తలు, మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు. రాబోయే రోజుల్లో మహిళా బిల్లు ఆమోదం పొందే వరకు పోరాటం కొనసాగుతుందని వారు హెచ్చరించారు.

## అగ్ని ప్రమాదాల నియంత్రణపై అవగాహన

**నిర్మల్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)** నిర్మల్ జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారోత్సవాల సందర్భంగా పట్టణంలో శనివారం అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. అగ్నిమాపక అధికారి ప్రభాకర్‌స్టేషన్ ఆఫీసర్ శివాజీ ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బంది వ్యాపార దుకాణాల్లో ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు నివారణ పద్ధతులు అగ్నిమాపకం జరిగినప్పుడు చేపట్టవలసిన చర్లపై ప్రజలకు అవగాహన కల్పించారు.



## హెల్మెట్ ధరించడం ప్రాణరక్షణకు కీలకం



- వాహనదారులకు ఎమ్మెల్యే కోవ లక్ష్మి అభినందనలు
- కెరమెరిలో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తున్న వాహనదారులకు పూలు ఇచ్చి ప్రోత్సహించిన ఎమ్మెల్యే

**కెరమెరి, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం):** రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజలను భాగస్వాములను చేసేందుకు, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తున్న వాహనదారులను ప్రోత్సహించేందుకు ఎమ్మెల్యే కోవ లక్ష్మి వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. కెరమెరి మండల కేంద్రంలో శనివారం ఆమె పర్యటిస్తూ, హెల్మెట్ ధరించి నిబంధనల ప్రకారం ప్రయాణిస్తున్న వాహనదారులను, ముఖ్యంగా యువతను ఆపి, వారితో పాటు విద్యార్థుల చేతుల మీదుగా పూలమాలలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రోడ్డు భద్రతా నిబంధనలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. "హెల్మెట్ ధరించడం అనేది ట్రాఫిక్ చట్టాన్ని గౌరవించడం కోసం మాత్రమే కాదు, అది మన ప్రాణాలను కాపాడుకునే కవచం," అని ఆమె స్పష్టం చేశారు. వాహనదారులు ముఖ్యంగా ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ఇది ప్రమాద సమయంలో తీవ్ర గాయాల నుంచి రక్షణ కల్పిస్తుందని వివరించారు. యువత వాహనాలు నడిపేటప్పుడు అతివేగానికి దూరంగా ఉండాలని, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే సూచించారు. యువత హెల్మెట్ ధరించే అలవాటును పెంపొందించుకోవడం ద్వారా సమాజంలో ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆమె కోరారు. వేగ నియంత్రణ పాటిస్తూ, రహదారి భద్రతా సూత్రాలను అనుసరిస్తే అనేక ప్రాణాపాయాలను నివారించవచ్చని చెప్పారు. ప్రజల ప్రాణ రక్షణ కోసం ప్రభుత్వం చేపడుతున్న రోడ్డు భద్రతా చర్యలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకుండా క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ మధుకర్, పాఠశాల విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, పోలీసు సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అర్హులైన జర్నలిస్టులకే అక్రిడిటేషన్లు

- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం):** జిల్లాలో నిబద్ధతతో పనిచేస్తున్న నిజమైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పష్టం చేశారు. నూతనంగా ఏర్పాటైన జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు శనివారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అక్రిడిటేషన్ల జారీ ప్రక్రియలో పారదర్శకతకు పెద్దపీట వేయాలని, అర్హత గల ప్రతి విలేకరికి కార్డు అందేలా చూడాల్సిన బాధ్యత జిల్లా పౌర సంబంధాల అధికారి (డిపిఆర్ఓ), కమిటీ సభ్యులపై ఉందన్నారు. అక్రిడిటేషన్ కార్డుల మంజూరుకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన జీవోలోని మార్గదర్శకాలను కలెక్టర్ ఈ సందర్భంగా వివరించారు. ముఖ్యంగా క్రిమినల్ నేపథ్యం ఉన్న వ్యక్తులు, ప్రభుత్వ ఉద్యోగులు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బందికి కార్డులు జారీ చేయకూడదని ఆమె ఆదేశించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని, త్వరలోనే జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీ పూర్తిస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి విష్ణువర్ధన్, కమిటీ సభ్యులు అల్వాల హనుమంతు, కొండూరి రవీందర్, అల్లం అశోక్, మహేందర్, రాం మహేష్, ఎం.ఏ. వసీం, రామెళ్ళ రాజేశ్వర్, సిరిపురం నాగరాజు, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనలు పాటించాలి

**ఆదిలాబాద్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)** ఆదిలాబాద్ జిల్లాకు ప్రతిష్టాత్మకమైన 2వ జాతీయ రోడ్డు భద్రత ఎక్సలెన్స్ అవార్డు -2026 లభించింది. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలైన ఎంవిఐ శ్రీనివాస్, ఏఎంవిఐ హరీంద్ర కుమార్ లను ట్రావెల్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి ఆధ్వర్యంలో సత్కరించారు. రోడ్డు నిబంధనలు తప్పనిసరిగా పాటించి, ప్రమాదాల నివారణకు సహకరించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.



## వంద శాతం రాయితీపై కూరగాయల విత్తనాలు పంపిణీ



- దండేపల్లిలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు
- ఐదు రకాల విత్తనాలను రైతులకు ఉచితంగా అందజేయనున్న ప్రభుత్వం

**దండేపల్లి, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం):** రైతుల ఆర్థికాభివృద్ధికి, వారి సాగు ఖర్చులను తగ్గించేందుకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ఇందులో భాగంగా దండేపల్లి మండలంలోని కూరగాయల సాగు చేసే రైతుల సౌకర్యార్థం, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఐదు రకాల కూరగాయల విత్తనాలను వంద శాతం రాయితీపై (ఉచితంగా) పంపిణీ చేస్తున్నట్లు ఉద్యానవన శాఖాధికారి సహజ ప్రకటించారు. శనివారం దండేపల్లిలో నిర్వహించిన రైతుల సమావేశంలో ఆమె పాల్గొని, ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకంపై వివరించారు. ఈ సందర్భంగా ఉద్యానవన శాఖాధికారి మాట్లాడుతూ, రైతులు కేవలం సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా, స్వల్పకాలంలో చేతికి వచ్చే కూరగాయల సాగును చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం ఐదు రకాల నాణ్యమైన విత్తనాలను పూర్తిగా ఉచితంగా అందిస్తోందని, తద్వారా సాగు పెట్టుబడి గణనీయంగా తగ్గుతుందని ఆమె తెలిపారు. కూరగాయల సాగుతో మార్కెట్‌లో మంచి గిట్టుబాటు ధర లభించి, రైతుల ఆదాయం రెట్టింపు అయ్యే అవకాశం ఉందని, ఈ అవకాశాన్ని మండలంలోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యవసాయం లాభసాటిగా మారాలంటే ఆధునిక సాగు పద్ధతులతో పాటు, ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఏవో అంజిత్ కుమార్ రైతులకు సూచించారు. సర్పంచ్ రాజేశ్వర్ మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేస్తున్న ఈ కృషి అభినందనీయమని, స్థానిక రైతులు ఈ పథకం వివరాలను తెలుసుకుని విత్తనాలను సేకరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజేశ్వర్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, ఏవో అంజిత్ కుమార్, ఉప సర్పంచ్ నవీన్, వ్యవసాయ ఉద్యానవన శాఖ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో స్థానిక రైతులు పాల్గొన్నారు.




# వారం రోజుల పాటు పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలి

## కలెక్టర్ల వీడియోకాన్ఫరెన్సులో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 20 నుంచి 26 వరకు వారం రోజుల పాటు పారిశుధ్య కార్యక్రమలు చేపట్టాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. హైదరాబాద్‌లో సచివాలయం నుంచి ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శనివారం అన్ని జిల్లాల కలెక్టర్‌లు, అదనపు కలెక్టర్‌లు, సంక్షేమ శాఖాధికారులతో ఏడు రోజుల పాటు ప్రభుత్వం సంక్షేమ విద్యాలయాలు, వసతి గృహాలలో నిర్వహించనున్న సంక్షేమ వారంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20 నుంచి 26 వరకు ఏడు రోజుల పాటు ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలల్లో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగలు, వెనకబడి తరగతులు, మైనార్టీ గురుకులాల్లో వంట గదులు, విద్యాలయాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు క్విజ్, విద్య, విశ్లేషణ, చిత్రలేఖనం, పెయింటింగ్ నిర్వహించాలన్నారు. వసతి గృహాలలో మైనర్ మరమ్మతు పనులను చేపట్టాలని సూచించారు. విద్యార్థుల తల్లి తండ్రులు, ఉపాధ్యాయులతో ఉమ్మడిగా సమావేశం నిర్వహించి వసతులపై చర్చించాలని చెప్పారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వేసవి శిబిరం, బడి బాట కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేయాలన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలోని వీసీ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ కె హరిత, అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో లోకేశ్వర్‌రావు అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 20 నుంచి 26 వరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏడు రోజుల పాటు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలు, వసతి గృహాల్లో వంట గది, పారిశుధ్య, మరమ్మతు పనులు చేపడుతామని తెలిపారు. సమావేశంలో డీపీవో భిక్షపతి, జిల్లా గిరిజన సంక్షేమాధికారి రమాదేవి, జిల్లా సంక్షేమాధికారి నదీమ్ పాల్గొన్నారు.





## ఆసిఫాబాద్‌లో అంబలి పంపిణీ కేంద్రం ప్రారంభం

### యూబీవై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం):** జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం యూబీవై (ఖదీ) ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి పంపిణీ కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఆత్రం సుగుణ,మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు ప్రారంభించారు. యూబీవై ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఉబెద్ బిన్ యహియా (తారిఖ్) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం కొనసాగుతున్న తీవ్ర ఎండల నేపథ్యంలో బాటసారులు మరియు సామాన్య ప్రజల దాహార్తిని తీర్చాలనే ఉద్దేశంతో అంబలి పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వేసవి కాలంలో అంబలి పంపిణీ చేయడం మంచి సేవా కార్యక్రమమని పేర్కొన్నారు. గత పది సంవత్సరాలుగా ప్రతి ఏడాది వేసవిలో అంబలి పంపిణీ కేంద్రాన్ని నిర్వహిస్తున్న ఉబెద్ బిన్ యహియా సేవాభావాన్ని ప్రత్యేకంగా అభినందించారు. మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు.

# అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు పంపిణీ

**ఉట్నూర్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం):** మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ శనివారం అందజేశారు. ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని ఉట్నూర్ టీచర్లకు 159, ఇంద్రవెల్లి మండల అంగన్వాడీ టీచర్లకు 102 ప్రజా ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పేర్కొన్నారు. గ్రామాల్లో గర్భిణీ స్త్రీలకు, బాల బాలికలకు పోష్టికాహారం అందించడంలో అంగన్ వాడీలు కృషి చేయాలని, నిత్యం బాల బాలికలకు, బాలింతలు, గర్భిణీలు, కిషోర బాలికలకు పౌష్టికాహారం అందించే విషయంలో మంత్రి సీతక్క ఎంతో కృషి చేస్తున్నారని, బీఆర్ఎస్ నాయకులు ఆదివాసీ మంత్రి సీతక్క పై అసత్య ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. మహిళా సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలు, పతాకాలు ప్రవేశపెడుతున్నరన్నారు. అంగన్వాడీ టీచర్లు మరింత ఉత్సాహంతో సుపరిపాలన దిశగా డిజిటల్ సేవల ద్వారా గ్రామాల్లో సేవలందించాలని ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం మొబైల్ ఫోన్లు అందిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ ఉమాదేవి, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.





## అమరవీరుల బహిరంగ సభను విజయవంతం చేయాలి

### అమరవీరుల ఆశయ సాధన కమిటీ సభ్యులు

**ఉట్నూర్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం):** ఇంద్రవెల్లి గిరిజన అమరవీరుల సంస్మరణ దినోత్సవం 20వ తేదీన నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని అమరవీరుల ఆశయ సాధన కమిటీ చైర్మన్ మెస్రం నాగనాథ్ అన్నారు. శనివారం ఇంద్రవెల్లి గిరిజన అమరవీరుల స్మారక స్తూపం వద్ద విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అమరవీరుల ఆశయ సాధన కోసం నిర్వహించే బహిరంగ సభకు ఉమ్మడి జిల్లాలోని ఆదివాసీలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.



## గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

**చింతలమానేపల్లి, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం):** గర్భిణులు పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలి సీడీపీవో విజయలక్ష్మి అన్నారు. మండలంలోని కర్జవెల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ఇంటింటా పోషణ మాసోత్సవాలు- పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యానికి పోషకాహార ప్రాముఖ్యతను వివరించారు. గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలు తీసుకోవాల్సిన సమతుల్య ఆహారం గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి ఏసీడీపీవో హేమలత, సూపర్‌వైజర్ అరుణాదేవి, అలేఖ్య ప్రధానోపాధ్యాయుడు సంపత్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. రెబ్బెన మండలంలో పోషకాహారం తీసుకోవడం ద్వారానే ఆరోగ్యకరంగా ఉండవచ్చ ని ఏసీడీపీవో రేణుక అన్నారు. రెబ్బెన మండలం కైరిగూడ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గర్భిణీలు, బాలింతలు ప్రతి రోజు అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చి పౌష్టిక ఆహారం తీసుకోవాలన్నారు. పిల్లలను ప్రతి రోజు అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాల న్నారు. అనంతరం పిల్లలకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సంధ్యారాణి, సూపర్‌వైజర్ తిరుపతమ్మ, తదితరులు పాల్గొన్నారు. కాగా జక్కులపల్లి అంగన్‌వాడీ కేంద్రంతో పాటు భగత్‌సింగ్ నగర్, ఎస్టీఆర్ నగర్ అంగన్‌వాడీ కేంద్రాలలో కార్యక్రమాలు నిర్వహించారు. జైనూర్ మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు సరైన పోషకామారం అందించాలని పాట్నాపూర్ సర్పంచ్ కందారె లక్ష్మి అన్నారు. మండలంలోని పాట్నాపూర్‌లో సీడీపీవో ఇందిర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషణ పక్వాడ్ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడారు. గర్భిణుల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకుంటూ వైద్యులకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో సీడీపీవో ఇందిర, సూపర్‌వైజర్ సంధ్యారాణి, అంగన్‌వాడీ టీచర్ విమల, వనిత, మహిళలు తదితరులు పాల్గొన్నారు. సిర్పూర్(యు) మండలంలోని ధనోరాలో పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో ఇందిర మాట్లాడారు. అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రు పాలు తాగించాలన్నారు. ఆరు నెలల తర్వాత అనుబంధ ఆహారం మొదలు పెట్టి, తల్లి పాలతో సహా పౌష్టికాహారం పెట్టాలని సూచించారు. దీన్ని రెండు సంవత్సరాల వరకు కొనసాగించాలన్నారు. మూడేళ్లు నిండిన చిన్నారులను వెంటనే సమీప అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించాలని కోరారు.

# పదేళ్ల తరువాత 'ఆత్మ' నిధులు విడుదల

## రైతులకు శిక్షణ, కిసాన్ మేళా కోసం ఖర్చు

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం):** పదేళ్లుగా నిధులు లేక నిలిచిపోయిన వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఏటీఎంఏ) కార్యకలాపాలకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు మళ్లీ జీవం పోశాయి. 2025-26ఆర్థిక సంవత్సరానికి గానూ జిల్లాకు నిధులు విడుదల కావడంతో రైతులకు శిక్షణ కార్యక్ర మాలు ముమ్మరం కానున్నాయి. జిల్లాకు మొత్తం రూ.7.65లక్షల నిధులు మంజూరయ్యాయి, వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానంతో పాటు పంటల సాగు, అనుబంధ రంగాలపై అవగాహన కల్పించేం దుకు ఏర్పాటు చేసిన వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ)కు ప్రభుత్వం ఊపిరి పోసింది. నిధుల లేమితో పదేళ్లుగా నిస్తేజంగా ఉన్న ఆత్మకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిధులు కేటాయిం చింది. దీంతో తిరిగి రైతు శిక్షణ కార్యక్రమాలు, కిసాన్ మేళాలు, విజ్ఞాణ యాత్రలు, క్షేత్ర పర్యట నలు కొనసాగించే అవకాశం ఏర్పడింది. ఆత్మ పథకంలో భాగంగా ఏర్పాటు చేసే గవ ర్నింగ్ బోర్డు మూడు నెలలకోసారి సమావేశమై ప్రగ తి నివేధికలను సమీక్షిస్తుంది. అవసరమైన బడ్జెట్‌కు ఆమోదం తెలుపుతుంది. బ్లాక్ స్థాయిలో ఆత్మ కింద ఫార్మర్ ఇన్ఫర్మేషన్ అండ్ అడ్వయిజరీ




సెంటర్ ఏర్పాటు చేస్తారు. జిల్లాలోని వ్యవసాయ డివిజన్లలో వ్యవసాయ సహాయ సంచాలకులు కన్వీనర్‌గా ఉంటారు. ఇతర అధికారులు సభ్యులుగా ఉంటారు. ఎఫ్ఏసీ(ఫార్మర్ అడ్వయిజరీ కమిటీ)ల్లో 11నుంచి 15మంది హాహిళలు, రైతు ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. నెలకోసారి సమావేశమై వారి సలహాలు, సూచనలు తీసుకుంటుంది. ఈ సంస్థ ద్వారా బ్లాక్, జిల్లా స్థాయిలో రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. రైతులను వ్యవ సాయ విజ్ఞాణ యాత్రలకు పంపించి పంట క్షేత్రాల ను పరిశీలింపజేస్తారు. కిసాన్ గోష్టి నిర్వహిస్తారు. వ్యవసాయ పరిశోధన స్థానాలు, కృషి విజ్ఞాణ కేంద్రాల ద్వారా సాగులో ఆధునిక పద్దతులపై రైతులకు తెలుపుతారు. ప్రస్తుతం వ్యవసాయం ఆధునిక పుంతలు తొక్కుతున్న నేపథ్యంలో విజ్ఞాణ యాత్రలు రైతులకు మేలు చేయనున్నాయి. ఏ ప్రాంతంలో వ్యవసాయంలో ఎలాంటి పరికరాలు వాడుతున్నారు, అవి తమ ప్రాంతాల్లో వాడొచ్చా అనే విషయాన్ని రైతులు తెలుసుకుంటారు. అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ(ఆత్మ) ను 2005లో కేంద్ర ప్రభుత్వం ప్రారం భించింది. రైతులకు వ్యవసాయ అనుబంధ రంగాల విష యంలో శిక్షణతో పాటు నూతన వ్యవసాయ పద్ధతు లను వివరించడం వంటి కార్యక్రమాలను చేసేం దుకు కేంద్రంద్వారా 40శాతం నిధులు కేటాయిం చేవారు. ఈ సంస్థ ద్వారా రైతులకు శిక్షణ తరగ తులు నిర్వహించేవారు. వ్యవసాయ విజ్ఞాన యాత్రలతో పాటు క్షేత్రస్థాయిలో పంటల పరిశీ లన, వ్యవసాయ శాస్త్రవేత్తలతో ముఖాముఖి, వ్యవసా య, ఉద్యాన, మత్స్య, పశుసంవర్ధక, పట్టు పరిశ్రమ, మార్కెటింగ్ శాఖల భాగస్వామ్యంతో రైతులకు శిక్షణ ఇచ్చేవారు. కానీ పదేళ్లుగా ఆత్మకు నిధులు కేటా యించకపోవడంతో ఆత్మ కమిటీలన్నీ నిర్వీర్యమ య్యాయి. ప్రస్తుతం ప్రభుత్వం నిధులు విడుదల చేయడంతో రైతులకు ఇబ్బందులు తొలగిపోనున్నాయని చెబుతున్నారు.

# ఏప్రిల్ 20 నుంచి సంక్షేమ వారోత్సవాలు

■ నిర్దేశిత కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలి
■ ఆదిలాబాద్ ఇన్‌ఛార్జ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్





**ఆదిలాబాద్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా ఏప్రిల్ 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు నిర్వహించనున్న సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్ ఆదేశించారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సంక్షేమ వారోత్సవాల నిర్వహణపై హైదరాబాదు నుంచి, అన్ని జిల్లాల కలెక్టర్లతో సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా ఏప్రిల్ 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు నిర్వహించనున్న సంక్షేమ వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. వారం రోజులపాటు ప్రతిరోజు సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా నిర్దేశించిన కార్యక్రమాలను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. అదేవిధంగా అన్ని జిల్లాల్లో వ్యవసాయ శాఖ పరిధిలో కొనసాగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతం చేసి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వీసీ అనంతరం జిల్లా అధికారులతో ఇంచార్జ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా ఏప్రిల్ 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు నిర్వహించనున్న సంక్షేమ వారోత్సవాలను పక్కాగా నిర్వహించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వారోత్సవాల్లో భాగంగా మొదటి రోజైన ఏప్రిల్ 20వ తేదీన జిల్లాలోని అన్ని సంక్షేమ హాస్టళ్లు, విద్యాసంస్థల్లో శానిటేషన్ డ్రైవ్ చేపట్టాలని సూచించారు. రెండో రోజు విద్యార్థులకు టాలెంట్ ఫెస్టివల్ పేరుతో క్విజ్, డిబేట్ వంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మూడో రోజున అన్ని సంక్షేమ వసతి గృహాలు, విద్యాసంస్థల్లో ఏమైనా మరమ్మతులు చేయాల్సి ఉంటే వాటిని పూర్తిచేయాలని ఆదేశించారు. తదుపరి రోజుల్లో విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, సమ్మర్ క్యాంప్స్, బడిబాట కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.



## వివోఏలకు 'ఉద్ధవ్' రిజిస్ట్రేషన్‌పై ప్రత్యేక శిక్షణ

**బోథ్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)** మండలంలోని వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న 42 మంది వివోఏలకు శనివారం ఇంద్ర క్రాంతి భవనంలో ఉద్ధవ్ రిజిస్ట్రేషన్‌పై అవగాహన కలిగించారు. చిన్నచిన్న రుణాల కోసం లబ్ధిదారులు మీసేవ కేంద్రాలకు వెళ్లి డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని అయితే వివోఏలు ఉద్ధవ్ రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చినట్లయితే ఆర్థికంగా అభివృద్ధి చెందే వీలుంటుందని శిక్షణ ఇస్తున్న ఏపీఎం గణేష్ సిసి గంగాధర్‌లు వివరించారు. రుణాలు 25 వేల నుండి 50 వేల వరకు ఎస్వీపీ క్రింద అందిస్తున్నా రు. చిన్న చిన్న పరిశ్రమలకు రుణం ఇవ్వడం జరిగిందన్నారు.

## ఉట్నూర్‌లో బీజేపీ నిరసన

**ఉట్నూర్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం):** మహిళా బిల్లు, నియోజకవర్గాల పునర్విభజన బిల్లుల పై కాంగ్రెస్ పార్టీ వైఖరికి నిరసనగా బిజెపి నాయకులు ఉట్నూరులో శనివారం ఆందోళన చేపట్టారు. ఆందోళనలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు రితేష్ రాథోడ్ మాట్లాడుతూ.. మహిళా బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకంగా ఓటు వేయడం ద్వారా మహిళల పట్ల వారి వైఖరి బయటపడిందని విమర్శించారు. దేశంలోని మహిళలు బిజెపికి మద్దతు ఇచ్చి రాబోయే ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. మహిళా బిల్లు, నియోజకవర్గాల పునర్ విభజన బిల్లులు భవిష్యత్తులో అమలులోకి వస్తాయని ఆయన అన్నారు.



## వేసవి సెలవుల నేస్తం పుస్తకావిష్కరణ

**మంచిర్యాల, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం):** కనీస సామర్థ్యాలలో వెనకబడిన విద్యార్థుల కోసం వేసవి సెలవుల్లో ఇంటి వద్ద స్వయంగా, సులభంగా అభ్యసించే విధంగా తెలుగు, ఇంగ్లీష్, గణితం విషయాలు క్రోడీకరించి "వేసవి సెలవుల నేస్తం" శీర్షికతో రూపొందించిన పునరభ్యసన పుస్తకం, రీడింగ్ పోస్టర్లను శనివారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీఈఓ యాదయ్య చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ దండేపల్లి మండలం గుడిరేవు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు బొలిశెట్టి బుచ్చన్న విద్యార్థులకు సులభతరంగా అర్థమయ్యే రీతిలో తయారు చేసిన పుస్తకం వెనుకబడిన విద్యార్థులకు దోహదపడుతుందని, వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవడానికి ఈ పునరభ్యసన పుస్తకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. వెనుకబడిన విద్యార్థుల కోసం రూపొందించిన ఉపాధ్యాయుడు బుచ్చన్నని అభినందించారు.



# నకిలీ పత్రాలతో భారీ భూ మోసం

■ నలుగురు అరెస్ట్.. సూత్రధారుల్లో హోంగార్డ్!
■ ఆదిలాబాద్ మావల పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగుచూసిన భూ కుంభకోణం..
■ తహసీల్దార్, మున్సిపల్ పేరిట ఫోర్జరీ పత్రాల సృష్టి
■ రూ. 4.95 లక్షల వసూలు..
■ బాధితుల ఫిర్యాదుతో నిందితుల పట్టుబడిన వైనం..
■ పరారీలో మరో ఇద్దరు నిందితులు
■ అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు పోలీసుల హెచ్చరిక

**ఆదిలాబాద్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం):** నకిలీ పత్రాలతో అమాయక ప్రజలను నమ్మించి, భూమి విక్రయాల పేరుతో భారీ మోసానికి పాల్పడుతున్న ఒక ముఠాను మావల పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. ఈ మేరకు మావల ఇన్‌స్పెక్టర్ కర్ర స్వామి శనివారం వివరాలను వెల్లడించారు. నమ్మకద్రోహానికి పాల్పడి, ప్రభుత్వ కార్యాలయాల ముద్రలతో నకిలీ పత్రాలను సృష్టించిన నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. బోథ్ జామా మసీదు ఇమామ్ జంశేద్ మరియు ఎం.డి. తాఖియుద్దీన్ అనే బాధితులు 2024 జూలై నెలలో ఆదిలాబాద్‌లోని కేఆర్‌కే కాలనీలో డోర్ నెం. 17-261 గల ప్లాట్‌ను కొనుగోలు చేశారు. ఈ ప్లాట్ కోసం వారు నిందితులకు రూ. 4,95,000/- చెల్లించారు. అయితే, నిందితులు ముందుగానే పథకం ప్రకారం తహసీల్దార్ కార్యాలయం జారీ చేసినట్లుగా ఉన్న నకిలీ పట్టా పత్రాలు, మావల గ్రామ పంచాయతీకి చెందిన నకిలీ పన్ను రసీదులు, మున్సిపాలిటీకి చెందిన అంచనా రికార్డులను సృష్టించి బాధితులను నమ్మించారు. అసలు విషయం బాధితులు ఆ ప్లాట్‌ను తిరిగి విక్రయించే ప్రయత్నం చేసినప్పుడు వెలుగులోకి వచ్చింది. ప్లాట్‌పై అసలైన యజమాని అభ్యంతరం వ్యక్తం చేయడంతో బాధితులకు అనుమానం వచ్చి పోలీసులను ఆశ్రయించారు. మావల తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు జరిపిన విచారణలో నిందితులు సమర్పించిన పత్రాలన్నీ ఫోర్జరీ చేసినవేనని తేలడంతో మోసం బయటపడింది. ఈ ఘటనపై మావల పోలీస్ స్టేషన్‌లో క్రైం నెం. 257/2026 గా కేసు నమోదు చేసి, పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా 17-04-2026న నలుగురు ప్రధాన నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. షేక్ ముష్కానా ప్లాట్ యజమానిగా నటిస్తూ బాధితులను నమ్మించింది.

షేక్ ముజాహిద్ హోం గార్డుగా పనిచేస్తున్న ఈయన ఈ కుట్రలో కీలక పాత్ర పోషించాడు. షేక్ అతీక్ అత్తు బాధితులను గుర్తించి, విక్రయాన్ని సమన్వయం చేశాడు.

ఎస్కే ఫిరోజ్ నకిలీ పన్ను రసీదులను తయారు చేయడంలో సూత్రధారి. ఈ కేసులో మరో ఇద్దరు నిందితులు వసీం అహ్మద్, షేక్ ముజమ్మిల్ పరారీలో ఉన్నారు. వారిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. వీరిపై భారతీయ న్యాయ సంహిత సెక్షన్లు 318(4), 336(3), 338, 340(2) 3(5) కింద కేసులు నమోదు చేశారు. భూమి కొనుగోలు చేసే సమయంలో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని మావల ఇన్‌స్పెక్టర్ కర్ర స్వామి సూచించారు. మధ్యవర్తులు ఇచ్చే పత్రాలను గుడ్డిగా నమ్మకుండా, తహసీల్దార్ లేదా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రికార్డులను స్వయంగా ధృవీకరించుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు.

# బహిరంగంగా మద్యం సేవిస్తూ పోలీసు విధులకు ఆటంకం

**ఆదిలాబాద్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం):** బహిరంగంగా మద్యం సేవిస్తూ, విధి నిర్వహణలో ఉన్న పోలీసులతో వాగ్వాదానికి దిగిన ముగ్గురు వ్యక్తులను ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ బి. సునీల్ కుమార్ వెల్లడించారు. గత నెల 19వ తేదీ రాత్రి 8 గంటల సమయంలో, స్థానిక ఏరోడ్రం పరిసర ప్రాంతాలలో ముగ్గురు వ్యక్తులు బహిరంగంగా మద్యం సేవిస్తుండగా, పెట్రో కార్ సిబ్బంది గమనించి వారిని ప్రశ్నించారు. వారి వివరాలు సేకరించే క్రమంలో నిందితులు పోలీసులతో దురుసుగా ప్రవర్తించడమే కాకుండా, వాగ్వాదానికి దిగి విధులకు ఆటంకం కలిగించారు. దీంతో పోలీసులు నిందితులపై కేసు నమోదు చేశారు. ఈ కేసులో పట్టుబడిన నిందితులు కట్కంవార్ ప్రశాంత్ (29): తండ్రి రాజేందర్, నివాసం: కుమ్మరికుంట, ఆదిలాబాద్, అంగల్వార్ భరత్ సింగ్ (30): తండ్రి సంతోష్, నివాసం: కొత్త కుమ్మరికుంట, ఆదిలాబాద్, వేదవ్యాస్ (22): తండ్రి ప్రభాకర్‌పై ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 214/26 తో పాటు, బి.ఎన్.ఎస్ (దీఛీూ) సెక్షన్లు 132, 292, 296(బి) ఆర్/డబ్ల్యూ 3(5) కింద కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. శనివారం నిందితులను అదుపులోకి తీసుకుని, గౌరవ న్యాయమూర్తి ముందు హాజరుపరచగా, కోర్టు వారిని రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. విధుల్లో ఉన్న పోలీసులతో గౌరవంగా ప్రవర్తించాలని, తప్పు చేసి పోలీసులను దబాయించే ప్రయత్నం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఇన్‌స్పెక్టర్ సునీల్ కుమార్ హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని, ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని స్పష్టం చేశారు.




## నారీ శక్తికి కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేసింది

**బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ధ్వజం**

**నిర్మల్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)** పార్లమెంట్‌లో మహిళా బిల్లు వీగిపోవడం చీకటి రోజని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యానించారు. మహిళా బిల్లు వీగిపోయిందని కాంగ్రెస్ వీర్రవీగుతోందని ధ్వజమెత్తారు. వీర్రవీగే కాంగ్రెస్‌కు వచ్చే రోజుల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో మీడియాతో మహేశ్వర్ రెడ్డి మాట్లాడారు. సౌత్ ఇండియాను కాంగ్రెస్ మిత్రపక్షాలు మర్చిపోతున్నాయని అన్నారు. దేశంలోని ప్రతి మహిళ ఇండియా కూటమి వ్యవహారాన్ని గుర్తు పెట్టుకుంటారని ఏలేటి మహేశ్వర్ రెడ్డి హెచ్చరించారు. నారి శక్తికి కాంగ్రెస్ ద్రోహం చేసిందని ఆగ్రహించారు. కాంగ్రెస్ మహిళల ఆశయాలను నీరుగార్చిందని దుయ్యబట్టారు. మహిళను ఆరాధించే సంస్కృతి భారతదేశానిదని చెప్పుకొచ్చారు. ఏడుసార్లు మహిళా బిల్లును ఓడించిన ఘనత కాంగ్రెస్‌దని విమర్శించారు. దేశంలో కాంగ్రెస్‌ను ప్రజలు మర్చిపోతున్నారని అన్నారు. మహిళ బిల్లు విషయంలో కాంగ్రెస్ దాని మిత్రపక్షాలు చరిత్ర హీనులుగా మిగిలిపోతారని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి రాజ్యాంగాన్ని పూర్తిగా చదవలేదని ఏలేటి మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. పార్లమెంట్‌లో చేసిన చట్టాలను రాష్ట్రాలు తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. రేవంత్ రెడ్డి రాజ్యాంగంలోని అంశాలను పూర్తిగా తెలుసుకోని మాట్లాడాలని హితవు పలికారు. మహిళ బిల్లు పాస్ అయితే సౌత్ ఇండియాకు మేలు జరిగేదని ప్రస్తావించారు. మహిళ బిల్లు విషయంలో క్షేత్ర స్థాయిలోకి వెళ్తామని.. ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్‌ను ప్రజల ముందు దోషిగా నిలబెడతామని ఏలేటి మహేశ్వర్ రెడ్డి హెచ్చరించారు.

# పి.ఎం. అజయ్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

- పథకం అమలుపై అదనపు కలెక్టర్ నిఘా
- అభివృద్ధి పనుల్లో నాణ్యత ఉండాలి
- జైపూర్ మండలంలో పర్యటించిన అదనపు కలెక్టర్ చంద్రయ్య
- నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
- గ్రామీణ అభివృద్ధిపై అధికారులకు దిశానిర్దేశం
- కిష్టాపూర్, కుందారం గ్రామాల్లో తనిఖీలు
- మురుగునీటి నిర్వహణపై పంచాయతీ కార్యదర్శిపై ఆగ్రహం





**జైపూర్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**

పి.ఎం.-అజయ్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. శనివారం ప్రధానమంత్రి అజయ్ పథకంలో ఎంపికైన జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామపంచాయతీ లోని రొమ్మిపూర్ గ్రామాన్ని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్ లు, వార్డు సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా మురుగు కాలువల శుభ్రతపై చర్యలు తీసుకోవాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి, పనులను నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి, పిల్లలకు అందిస్తున్న గుడ్లు, పాలు, పోషకాహారాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామంలోని స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా పొందుతున్న ప్రయోజనాలను తెలుసుకున్నారు. మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధిగా ఎదగాలని, ప్రభుత్వ పథకాల అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవాలని తెలిపారు. గ్రామస్తులతో మాట్లాడి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై అభిప్రాయాలను తెలుసుకుని, అందరూ పథకాల ప్రయోజనాలను పూర్తిగా వినియోగించుకోవాలని తెలిపారు. గ్రామాభివృద్ధి పనులు సమయానికి, నాణ్యతతో పూర్తి అయ్యేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. గ్రామంలోని మురుగునీటి పారుదల వ్యవస్థ నిర్వహణపై కిష్టాపూర్ పంచాయతీ కార్యదర్శిపై ఆగ్రహం వెలిపించారు. అంతకుముందు కుందారం గ్రామాన్ని సందర్శించి ఉపాధి హామీ పథకం కింద వేతన కార్మికులు చేపడుతున్న పనులను పరిశీలించారు. కార్మికులకు కల్పిస్తున్న సౌకర్యాలను సమీక్షించి, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా పొందుతున్న ప్రయోజనాల గురించి తెలుసుకున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## చెక్ పవర్ నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

**బోథ్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**

బోథ్ మండలంలోని వివిధ గ్రామాల కార్యదర్శులకు శనివారం ఎంపీఈఓ రాజకుమార్ అవగాహన కలిగించారు. చెక్ పవర్ విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని ఎవరి లాగిన్ వాళ్ళకుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాల కార్యదర్శులకు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల కార్యదర్శిలు పాల్గొన్నారు.

## నేడు మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

**ఆదిలాబాద్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం):**

ఆదిలాబాద్ జిల్లా, నార్నూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎం ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం, ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు నిర్వహించే తెలంగాణ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష నేడు నిర్వహించబడుతుంది. 6వ తరగతికి ఉదయం 10 నుండి 12 గంటల వరకు, 7వ తరగతి నుండి 10వ తరగతికి (మిగిలి ఉన్న సీట్లకు) మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు పరీక్ష జరుగుతుంది. విద్యార్థులు హాల్ టికెట్, పరీక్ష ప్యాడ్, పెన్ తీసుకురావాలని సూచించారు. మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.

# ఎంపీ తేజస్వి సూర్యపై కాంగ్రెస్ తీవ్ర ఆగ్రహం



- ఎంపీ పదవి నుంచి తేజస్వి సూర్యను బర్తరఫ్ చేయాలి
- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఆత్రం సుగుణ డిమాండ్..
- రాష్ట్ర ఆకాంక్షలను కించపరిచినందుకు ప్రజలకు క్షమాపణ చెప్పాల్సిందేనని హెచ్చరిక
- ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్ వద్ద ఎంపీ దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ శ్రేణులు

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**

బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణను పాకిస్తాన్ తో పోల్చడంపై కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఆత్రం సుగుణ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. శనివారం డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రసాధన పోరాటం నీకు ఏం తెలుసు అని ప్రశ్నించారు. ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలు,విలువలు బిజెపి పార్టీకి ఏం తెలుసు అన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని కించపరిచేల వ్యాఖ్యానించిన ఎంపీపై తెలంగాణ రాష్ట్ర బిజెపి ఎంపీలు ఖండించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఎంతోమంది బలిదానాలతో ఏర్పడ్డ రాష్ట్రాన్ని ఎవరైనా కించపరిచేలా మాట్లాడితే సహించేది లేదని స్పష్టం చేశారు.తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించి కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ రాష్ట్రాన్ని ఇచ్చిందని గుర్తు చేశారు.భారతదేశ స్వతంత్ర పోరాటంలో బిజెపి నాయకులు పాల్గొన్నారా..? వెంటనే తేజస్వి తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంపై ఎవరైనా ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే నాలుక చిరుస్తామని హెచ్చరించారు.బిజెపి ప్రభుత్వానికి మహిళల పట్ల గౌరవం లేదని తేటతెల్లమైందని పేర్కొన్నారు. డీలిమిటేషన్ పేరుతో బిజెపి ఇన్ని రోజులు నాటకం ఆడిందని ఆరోపించారు. మహిళలకు రాజకీయ అవకాశాలు కల్పించకుండా అడ్డుకుంటున్నది బీజేపీ అని తేటతెల్లమయిందని పేర్కొన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద బిజెపి ఎంపీ తేజస్వి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల్లా మంగ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్, జిల్లా ఉపాధ్యక్షులు ఉబేద్ బిన్ యాహియ, భీంరావు, కార్యదర్శి శంకర్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అబ్దుల్లా, మాజీ ఎంపీపీ బాలేష్ గౌడ్ పాల్గొన్నారు.



## ఇళ్ళ గణనను పకడ్బందీగా పారదర్శకంగా చేపట్టాలి

- కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత
- జిల్లాలో జనాభా గణన-2027లో భాగంగా మే 11 నుంచి ఇంటింటి సర్వే ప్రారంభం..
- పూర్తిగా డిజిటల్ పద్ధతిలో సమాచార సేకరణ
- అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం.
- జిల్లాలో 1689 హౌస్ లిస్టింగ్ బ్లాకులు గుర్తింపు
- 994 మంది ఎన్యుమరేటర్లు, 174 మంది సూపర్వైజర్ల నియామకం.
- శిక్షణలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలని సిబ్బందికి కలెక్టర్ సూచన

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ఇళ్ళ గణన కార్యక్రమాన్ని పకడ్బందిగా చేపట్టాలని కలెక్టర్ హరిత అన్నారు. శనివారశీ జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాటశాల, కళాశాలలో ఆసిఫాబాద్ మండలంకు చెందిన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లకు మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమానికి జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వాసుదేవరేడ్డితో కలిసి కలెక్టర్ హరిత హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జనాభ గణన-2027 లో భాగంగా మెదటి విడత ఇళ్ళ గణన కార్యక్రమము వచ్చే నెల 11 నుండి జిల్లాలో ప్రారంభమవుతుందని ఎన్యుమరేటర్లు,సూపర్ వైజర్లు ఇళ్ళ గణన కార్యక్రమాన్ని పకడ్బందిగా చేపట్టాలని అన్నారు. ఇళ్ళ గణన సమయంలో ఇంటి యజమానికి 32 ప్రశ్నలకు సమాధానాలు తీసుకోవలసి ఉంటుందని పూర్తిగా డిజిటల్ పద్దతిలో ఇళ్ళ గణన ఉంటుందని తెలిపారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా ఇళ్ళ గణన కార్యక్రమము చేపట్టాలన్నారు. శిక్షకులు చెప్పే ప్రతి అంశమును శ్రద్దగా విని నోట్ చేసుకోవాలన్నారు. ఏదైనా అంశము అర్థం కాకపోతే శిక్షకులను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. జిల్లాలో ఇళ్ళ గణన కొరకు 994 మంది ఎన్యుమరేటర్లు 174 మంది సూపర్ వైజర్లు, విధులు నిర్వహిస్తున్నారని విరే కాకుండా చార్జ్ అధికారులు, అడిషనల్ చార్జ్ అధికారులు, కంప్యూటర్ ఆపరేటర్లు, విధులు నిర్వహిస్తారని తెలిపారు. జిల్లాలో 1689 హౌస్ లిస్టింగ్ బ్లాక్‌గా గుర్తించడం జరిగిందన్నారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా ఇళ్ళ గణన ప్రక్రియను చేపట్టాలన్నారు.



# జోగిపేటలో పోలీసుల కార్డెన్ అండ్ సెర్చ్

**70 మంది సిబ్బందితో తెల్లవారుజాము నుంచే విస్తృత తనిఖీలు - ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : డీఎస్పీ శ్రీనివాస్**

**ఇచ్చోడ, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం):**

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే లక్ష్యంగా ఇచ్చోడ మండలంలోని జోగిపేట గ్రామంలో పోలీసులు శుక్రవారం ఉదయం భారీ స్థాయిలో 'కార్డెన్ అండ్ సెర్చ్' (కమ్యూనిటీ కాంటాక్ట్) కార్యక్రమాన్ని నిర్వహించారు. స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ పోతారం శ్రీనివాస్ పర్యవేక్షణలో చేపట్టిన ఈ ఆకస్మిక తనిఖీలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. తెల్లవారుజామున 5 గంటలకే రంగంలోకి దిగిన సుమారు 70 మంది పోలీసు సిబ్బంది గ్రామంలోని ప్రతి గల్లీని, ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా వేయడంతో పాటు, అసాంఘిక కార్యకలాపాలకు ఆస్కారం లేకుండా చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో 38 ద్విచక్ర వాహనాలను తనిఖీ చేయగా, సరైన ధ్రువపత్రాలు లేని 10 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా, వాహనదారుల వద్ద పెండింగ్‌లో ఉన్న రూ. 15 వేల జరిమానాలను కూడా ఈ సందర్భంగా వసూలు చేశారు. గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన కలపపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. దాడుల్లో సుమారు రూ. లక్ష విలువైన కలపను స్వాధీనం చేసుకుని, అక్రమంగా నిల్వ ఉంచిన ఐదుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ పోతారం శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఏ పనీ చేసినా ఉపేక్షించేది లేదని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న రోడ్డు భద్రత వారోత్సవాల నేపథ్యంలో, వాహనదారులు విధిగా 'అరైవ్ అలైవ్' నిబంధనలను పాటించాలని డీఎస్పీ కోరారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అతివేగం ప్రమాదకరమని సూచించారు. గ్రామాల్లో సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రతి గ్రామం నిఘా నీడలో ఉండాలని, భద్రతా ప్రమాణాల కోసం ప్రజలు స్వచ్ఛందంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు. యువత గంజాయి, ఇతర మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ ఎస్ హెచ్ ఓ బండారి రాజు, ఇచ్చోడ రూరల్ సీఐ సిహెచ్. రమేష్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ ఎన్. చంద్రశేఖర్, ఎస్సైలు ఇమ్రాన్, శ్రీకాంత్, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపీపీ

**కౌటాల, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం):** శనివారం కౌటాల మండలానికి చెందిన మాజీ ఎంపీపీ బసర్కార్ విశ్వనాథ్, రాష్ట్ర లేబర్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ అండ్ ఫ్యాక్టరీస్‌డ మైనింగ్ అండ్ జియాలజీ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ చేరిక కార్యక్రమంలో సిర్పూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు అర్షద్ హుస్సేన్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## దరఖాస్తుల గడువు పొడిగింపు

**మంచిర్యాల, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం):** 2025-26 సంవత్సరానికి గాను 2 పాడి గేదెల పెంపకం పథకం కోసం అర్హత గల ఎస్.సి. యువత దరఖాస్తు చేసుకునేందుకు గడువును ఈ నెల 23వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం కార్యనిర్వాహక సంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్ లైన్ లో నమోదు చేసిన దరఖాస్తును డౌన్ లోడ్ చేసుకొని అవసరమైన ప్రతులను జతపరిచి సంబంధిత మండల/మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించాలని, అభ్యర్థులు దరఖాస్తుతో ఆధార్ కార్డు, రేషన్ కార్డు /ఆహార భద్రతా కార్డు, కుల ధ్రువీకరణ పత్రం (తెలంగాణ ఏర్పడిన తర్వాత జారీ చేయబడినది), ఆదాయ ధ్రువీకరణ పత్రం (మీ- సేవ ద్వారా జారీ చేయబడింది, గ్రామీణ ప్రాంతాల వారికి వార్షిక ఆదాయం 1 లక్ష 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయల లోపు ఉండాలి) తెలిపారు. పాడి పశువుల పథకం కొరకు పశుగ్రాసం పెంచేందుకు కనీసం 10 గుంటల భూమి కలిగి ఉండాలని, పాస్పోర్ట్ సైజ్ ఫోటో జతపరచవలసి ఉంటుందన్నారు. ఆసక్తి, అర్హత గల వారు 23వ తేదీలోగా ఆన్‌లైన్‌లో https://tgobmms.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## ఆధునిక నైపుణ్యాలతో ఉజ్వల భవిష్యత్తు

### ఈ నెల 25న స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్

### విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాజర్షిషా పిలుపు

**ఆదిలాబాద్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం):** మోడర్న్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ను విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలనీ జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిపాలన, ఆదిలాబాద్ కళా అకాడమీ సహకారంతో ఆధ్వర్యంలో స్థానిక రిమ్స్ ఆడిటోరియంలో ఈ నెల 25న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు, యువత భవిష్యత్తు ఉపాధి అవకాశాలను అర్థం చేసుకొని, ఆధునిక ప్రపంచానికి అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి సహాయపడుతుందని తెలిపారు. అదేవిధంగా కెరీర్ అవగాహన, నైపుణ్య మార్గదర్శనం, ఆత్మవిశ్వాస పెంపు, ఉద్యోగ సిద్ధతపై పట్టు సాధించే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఇంటర్మీడియట్ విద్యార్థులు, యువత, తప్పనిసరిగా హాజరవ్వాలని, హాజరయ్యే వారు తమతో నోట్బుక్, పెన్ తీసుకురావాలని సూచించారు. అర్హత కలిగిన విద్యార్థులు, యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ప్రకటనలో కలెక్టర్ కోరారు.

# కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించక తప్పదు



**చెన్నూర్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం):** పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళా బిల్లును అమలు చేయాలని కోరుతూ భీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో, బిల్లును తిరస్కరించిన కాంగ్రెస్ కూటమి నాయకులు తగిన మూల్యం చెల్లించక తప్పదని, మహిళల ఉసురు తగిలి నాశనమైపోతారని బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం కిష్ణంపేట జాతీయ రహదారి పై రాస్తారోకో నిర్వహించి అనంతరం రాహుల్ గాంధీ, కాంగ్రెస్ కూటమి దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1996 నుంచి నేటి వరకు మహిళా బిల్లును అమలు కాకుండా స్వయంగా కుట్రలు చేస్తూ, ఇతర పార్టీ నాయకులను కూడా బిల్లును అడ్డగించామని ప్రోత్సహిస్తూ మహిళా బిల్లుకు ఆటంకాలు కలిగిస్తున్నది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి మహిళలకు రిజర్వేషన్ ఇవ్వడం ఇష్టం లేదని మరోసారి రుజువైందని తెలిపారు. 2013లో కాంగ్రెస్ పార్టీ రాజ్యసభలో మహిళా బిల్లును ప్రవేశపెట్టినప్పుడు, బహిరంగ మద్దతు ప్రకటించి రాజ్యసభలో బిల్లును ఆమోదింపచేసిన ఘనత భారతీయ జనతా పార్టీకి దక్కుతుందని అన్నారు. అయితే ఆ బిల్లు ఎలా ఆమోదం పొందుతుందోనని భయంతో పార్లమెంటులో కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని ముందుకు తీసుకురాలేదని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం మహిళల పట్ల ఉన్న అభిమానం కారణంగా, నరేంద్ర మోదీ ప్రభుత్వం 2023లో మహిళా బిల్లును ప్రవేశపెట్టి విజయాన్ని సాధించిందని, 2029లో అమలు చేయడానికి ప్రయత్నిస్తున్న తరుణంలో కాంగ్రెస్ మరోసారి అడ్డగించి 50 శాతం మహిళల ఆశలపై నీళ్లు చల్లిందని అన్నారు. దీనికి కాంగ్రెస్ కూటమికి దేశంలోని మహిళలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు బుర్ర రాజశేఖర్, 17వ వార్డు కౌన్సిలర్ ఏతం శివకృష్ణ, సీనియర్ నాయకులు వెంకటేశ్వర్,లక్ష్మీనారాయణ రెడ్డి, మహిళా నాయకురాలు ఎడ్ల స్వరూపరాణి, ముత్యాల శ్రావణి, చెన్నూరు మండల పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, మాణికరావు శంకర్, మండల నాయకులు కొంఠారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ పరిరక్షణే మన లక్ష్యం కావాలి

■ సనాతన ధర్మం కేవలం మతం కాదు.. అదొక గొప్ప జీవన విధానం ■ మఠాధిపతి యోగానంద సరస్వతి

**తాండూర్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం):** సమాజ శ్రేయస్సు కోసం హిందువులు ఏకతాటిపై నడవాలని ఆదిలాబాద్ శ్రీరామచంద్ర గోపాలకృష్ణ మఠం మఠాధిపతి యోగానంద సరస్వతి పేర్కొన్నారు. శనివారం తాండూర్ మండల కేంద్రంలో హిందూ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పురాణాలు, ఇతిహాసాలు, సంప్రదాయాల ప్రభావంతో సనాతన ధర్మం ప్రారంభమైంద న్నారు. ఈ సనాతన ధర్మం ప్రతి రూపమే హిందూ సమ్మేళనమని అన్నారు. ముఖ్యంగా సనాతన ధర్మం పాటించినప్పుడే సమాజం బాగుంటుందన్నారు. హిందూ అనేది మతం కాదని, హిందూ ధర్మం ఒక జీవన విధానమని పేర్కొన్నారు. హైందవ ధర్మ పరిరక్షణకు ప్రజలంతా భక్తి భావంతో దేశం కోసం, ధర్మం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల




సహప్రాంత సద్భావన ప్రముఖ్ గోనె భూమయ్య,కార్యవాహిక పొన్నవేని లక్ష్మి, హిందూ సమ్మేళన సమితి తాండూర్ మండల కమిటీ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మద్దికుంట రామచందర్, దేవరకొండ రాజన్న తదితరులు పాల్గొన్నారు.

### ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా

# సంక్షేమ వారోత్సవాలు నిర్వహించాలి

**కలెక్టర్ల వీడియోకాన్ఫరెన్సులో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**



**నిర్మల్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా, ఈ నెల 20 వ తేదీ నుండి, 26 వ తేదీ వరకు 7 రోజుల పాటు సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పలు శాఖల అధికారులతో సంక్షేమ వారం నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలు, విద్యాలయాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు క్విజ్, పెయింటింగ్ లాంటి పోటీలు నిర్వహించాలని పేర్కొన్నారు. వసతి గృహాలలో మరమ్మత్తు పనులను చేపట్టాలని తెలిపారు. ప్రత్యేక నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, వేసవి శిబిరం, బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. రైతు రిజిస్ట్రేషన్ వంద శాతం పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, కలెక్టరేట్లోని సమావేశ మందిరం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాపాలన - ప్రగతి - ప్రణాళిక కార్యాచరణలో ఈనెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు 7 రోజుల పాటు ప్రజా భాగంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ గురుకులాలలో, వసతి గృహాలలో పారిశుధ్యం, మరమ్మత్తు పనులు చేపడుతామని తెలిపారు. విద్యార్థులకు వివిధ విభాగాలలో పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రత్యేక నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. వేసవి శిబిరాలు, బడిబాట కార్యక్రమాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపడతామని, రైతుల రిజిస్ట్రేషన్ వంద శాతం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సిపిఓ జీవరత్నం, జిల్లా సంక్షేమ అధికారి వినూత్న, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు దయానంద్, అంబాజీ, శ్రీనివాస్, మోహన్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, డీఈవో భోజన్న, జెడ్పి సీఈవో భాగ్యలక్ష్మి, డిఎంహెచ్వో రాజేందర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**సారంగాపూర్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం):** మద్యం మత్తులో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని సాయినగర్ తండాలో చోటు చేసుకుంది. ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు రాథోడ్ లక్ష్మణ్(29) కొన్ని రోజుల నుండి మద్యానికి బానిస అయ్యాడు. ఎలాంటి పనిచేయకుండా, ఆర్థిక పరిస్థితి బాగాలేక శుక్రవారం ఇంటిలో భార్య లేనిసమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఇంటి ప్రక్కనే ఉన్న బంధువులు వెంటనే నిర్మల్ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం ఆదిలాబాద్ రిమ్ ఆసుపత్రికి తరంచగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి భార్య హీరబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతునికి భార్య, ఒక కుమారుడు ఉన్నారు.

## బావిలో ఊపిరాడక వ్యక్తి మృతి

**జన్నారం, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం):** మండలంలోని కవ్వాల్ గ్రామానికి చెందిన కండ్లే పోషన్న (51) బావిలోపడి మృతి చెందినట్టు జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్ శనివారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని పోడేటి పోష గౌడ్ ఇంటి ముందు ఉన్న చేద బావిలో కోడిపుంజు పడడంతో తీసే క్రమంలో బావిలో ఊపిరి ఆడక బావిలోనే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య శాంతవ్వ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## హైకోర్టు బార్ అధ్యక్షుడికి సన్మానం

**ఆదిలాబాద్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం):** హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి ఆదిలాబాద్ బార్ అసోసియేషన్ ను సందర్శించిన సందర్భంగా న్యాయ వాద గుమాస్తాలు ఆయనకు శాలువాతో ఘన సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా గుమాస్తాలందరికీ హెల్త్ కార్డులు అందజేయాలని వారు విన్నవించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు గణేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దశరథ్, ఉపాధ్యక్షుడు కిషన్ పాల్గొన్నారు.

# విజయ్ దేవరకొండ - శౌర్యువ్ కాంబో



ఇప్పటికే రెండు క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్న విజయ్ దేవరకొండ శౌర్యువ్ దర్శకత్వంలో నటించే అవకాశాలున్నాయంటూ ఇటీవల ప్రచారం జరిగింది. దానిపై శనివారం అధికారిక ప్రకటన వెలువడింది. శౌర్యువ్‌తో సినిమాని ప్రకటిస్తూ.. విజయ్ షేర్ చేసిన పోస్టర్ ఆసక్తి రేకెత్తించేలా ఉంది. ఈ పోస్టర్‌తో మూవీ టీమ్‌ని పరిచయం చేశారు. జంతువులు, ఆయుధాలను హైలైట్ చేయడంతో ఇది వైలెంట్ మూవీ అని అర్థమవుతోంది. 'ఈ కోపమంతా ఒకప్పుడు ప్రేమే' అనే క్యాప్షన్ బట్టి.. ప్రేమలో విఫలమైన ఓ యువకుడి కథగా ఈ చిత్రం తెరకెక్కుతున్నట్టు తెలుస్తోంది. 'హాయ్ నాన్న'తో తొలి ప్రయత్నంలోనే మెప్పించిన దర్శకుడు శౌర్యువ్. తండ్రీకూతుళ్ల అనుబంధం నేపథ్యంతో విజయం అందుకున్న ఆయన.. ఇప్పుడు యాక్షన్‌కు ప్రాధాన్యం ఇచ్చినట్లు పోస్టర్‌ని చూస్తే తెలుస్తోంది. 'VDxShouryuv' వర్కింగ్ టైటిల్‌తో త్వరలో ప్రారంభం కానున్న ఈ సినిమాకి హేషబ్ అబ్దుల్ సంగీత దర్శకుడు. హాలీవుడ్ సినిమాటోగ్రాఫర్ అలెజండ్రో మార్టినెజ్ ఈ చిత్రానికి వర్క్ చేయనుండటం విశేషం. హీరోయిన్ వివరాలు ఇంకా ప్రకటించలేదు.రాహుల్ సాంకృత్యాన్ డైరెక్షన్‌లో 'రణబాలి'లో నటిస్తున్నారు విజయ్. ఇదొక పీరియాడికల్ యాక్షన్ మూవీ. రష్మిక హీరోయిన్. ఈ చిత్రం సెప్టెంబరు 11న విడుదల కానుంది. మరోవైపు, రవికిరణ్ కోలా దర్శకత్వంలో 'రౌడీ జనార్దన'లో విజయ్ నటిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ యాక్షన్ డ్రామాలో కీర్తి సురేశ్ హీరోయిన్.



## ఆమెతో పెళ్లి చేయండి ప్లీజ్

"అవును ఆమె ఒక కిల్లర్ అమ్మాయి. సంచలనాలు సృష్టిస్తుంది. ప్లీజ్ నాకు ఆమెతో పెళ్లి చేయండి" అని అడుగుతున్నాడు వరుణ్ ధావన్. మరి ఆ అమ్మాయి ఎవరో తెలుసుకొని వరుణ్‌కి పెళ్లి చేసేద్దామా? అయితే 'హై జవానీ తో ఇష్క్ హోనా హై' చిత్రం చూడాల్సిందే. ఆయన, అందాల తారలు మృణాల్ ఠాకూర్, పూజా హెగ్డే ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రమిది. డేవిడ్ ధావన్ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి 'వ్యాహ్ కర్వాడో జీ' అనే పాటను సామాజిక మాధ్యమాల వేదికగా విడుదల చేసింది చిత్రబృందం.



## ప్రేమకు సరెండర్ అయ్యాను..

నటి రెజీనా కసాండ్ర తాజాగా ఒక ఇంటర్వ్యూలో ప్రేమ గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. సినీ కెరీర్‌లో గ్లామర్ పాత్రలతోనే కాకుండా కంటెంట్ ఉన్న కథలతో మెప్పిస్తున్న రెజీనా, వ్యక్తిగత జీవితం మరియు ప్రేమపై తనకున్న లోతైన అవగాహనను బయటపెట్టారు. చాలామంది ప్రేమను ఒక బలహీనతగా చూస్తారని, కానీ తన దృష్టిలో ప్రేమ అనేది ప్రశాంతతతో కూడిన ఒక గొప్ప బలమని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రతిరోజూ మనం చిరునవ్వుతో నిలబడటానికి ప్రేమ ఒక శక్తిని ఇస్తుందని చెబుతూ, తను కూడా ఒకానొక సమయంలో ప్రేమకు పూర్తిగా సరెండర్ అయ్యానని ఎమోషనల్‌గా వివరించారు.ప్రేమ విలువ గురించి మాట్లాడుతూ.. మనం ప్రేమను పంచడానికి, పొందడానికి అర్హులమనే విషయాన్ని ఎప్పుడూ మర్చిపోకూడదని హితవు పలికారు. అసలు ప్రేమలో ఉన్నప్పుడు మనం పొందే ఆనందం వెనుక ఉన్న రహస్యం, ఆ ప్రేమను కోల్పోతే కలిగే బాధ ఏంటో మనకు ముందే తెలిసి ఉండటమేనని రెజీనా ఫిలాసఫికల్‌గా చెప్పుకొచ్చారు. ఆ బాధే ప్రేమ ఎంత విలువైనదో మనకు ఎప్పటికప్పుడు గుర్తుచేస్తుందని ఆమె విశ్లేషించారు. ప్రస్తుతం ఆమె 'ఫ్లాష్‌బ్యాక్', 'ముక్కుత్తి అమ్మన్-2' వంటి చిత్రాలతో పాటు హిందీలోనూ క్రేజీ ప్రాజెక్టులతో కెరీర్ పరంగా గోల్డెన్ ఫేజ్ ఎంజాయ్ చేస్తున్నారు.



# కుమ్రంభీం ప్రాజెక్టుకు బీటలు

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

**కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాకే తలమానికమైన 'అడ' (కుమ్రం భీం) జలాశయం ప్రస్తుతం మనుగడ కోసమే పోరాడుతోంది. ఒకవైపు ఎండ తీవ్రతకు నీటి మట్టం డెడ్‌స్టోరేజీకి చేరువవుతుంటే, మరోవైపు ఆనకట్టకు ఏర్పడిన భారీ పగుళ్లు ప్రాజెక్టు భద్రతను ప్రశ్నార్థకంగా మార్చుతున్నాయి. 45,500 ఎకరాలకు సాగునీరందించాల్సిన ఈ ప్రాజెక్టు, అధికారుల నిర్లక్ష్యం వల్ల నేడు కేవలం 5 వేల ఎకరాలకు కూడా నీరివ్వలేని దుస్థితికి చేరింది.** కట్ట కుంగిపోకుండా మూడేళ్లుగా ప్లాస్టిక్ కవర్లతో కాలక్షేపం చేస్తున్నారే తప్ప, శాశ్వత మరమ్మతులకు మోక్షం కలగడం లేదు. రానున్న వర్షాకాలం నాటికి ఈ కట్ట వరద తాకిడిని తట్టుకుంటుందా? లేదా? అనే భయం జిల్లా ప్రజలను వెన్నాడుతోంది. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం సమీపంలోని కుమ్రం భీం ప్రాజెక్టు అడుగంటిపోతున్నది. 45,500 వేల ఎకరాలకు సాగునీరందించే లక్ష్యంతో నిర్మించిన ఈ ప్రాజెక్టు సామర్థ్యం 10 టీఎంసీలు కాగా, ప్రస్తుతం రెండు టీఎంసీల నీరు మాత్రమే ఉన్నది. ఎండలు మరింత ముదిరితే డెడ్‌స్టోరేజీకి చేరుకునే అవకాశముండగా, తాగు నీటికి సైతం ఇబ్బందులు తలెత్తే అవకాశమున్నది.

- ప్రాజెక్టులో అడుగంటిన నీరు
- ఆందోళనలో అన్నదాత!
- ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 10 టీఎంసీలు..
- నిల్వ ఉన్నది కేవలం 2 టీఎంసీలే!
- మూడేళ్లుగా పగుళ్లతో 'అడ' జలాశయం సావాసం
- పాలిథిన్ కవర్లే ప్రాజెక్టుకు రక్షణ కవచాలా?
- మరమ్మతులకు నిధుల కరువు
- రూ. 5 కోట్ల నివేదికపై స్పందించని సర్కారు
- ముదురుతున్న ఎండలు..
- ముంచుకొస్తున్న తాగునీటి ఎద్దడి
- తాగు, సాగు నీటికి ఇబ్బందులు తప్పవని ప్రజలు, రైతుల ఆందోళన

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**
కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం సమీపంలోని కుమ్రం భీం ప్రాజెక్టు అడుగంటిపోతున్నది. 45,500 వేల ఎకరాలకు సాగునీరందించే లక్ష్యంతో నిర్మించిన ఈ ప్రాజెక్టు సామర్థ్యం 10 టీఎంసీలు కాగా, ప్రస్తుతం రెండు టీఎంసీల నీరు మాత్రమే ఉన్నది. ఎండలు మరింత ముదిరితే డెడ్‌స్టోరేజీకి చేరుకునే అవకాశముండగా, తాగు నీటికి సైతం ఇబ్బందులు తలెత్తే అవకాశమున్నది.

**ఎండలు ముదిరితే అంతే..**

కుమ్రం భీం (అడ) ప్రాజెక్టును 10 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించారు. జిల్లాలోని ఆసిఫాబాద్, సిర్పూర్ (టీ) నియోజవర్గాల్లోని 45,500 ఎకరాలకు సాగు నీరందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రస్తుతం ఎండలు తీవ్రం కావడంతో ప్రాజెక్టులో రెండు టీఎంసీల నీరు మాత్రమే ఉన్నది. ఎండలు ముదిరితే నీటి నిల్వలు మరింత తగ్గే అవకాశముండగా, తాగు నీటికి సైతం ఇబ్బందులు తలెత్తే ప్రమాదమున్నది. మూడేళ్ల క్రితం ప్రాజెక్టు కట్టకు పగుళ్లు తేలడంతో ప్రాజెక్టులో నీటి నిల్వలను అధికారులు తగ్గించారు.

**ప్రాజెక్టు మనుగడకే ముప్పు...**

జిల్లాలోనే పెద్ద ప్రాజెక్టుగా పేరున్న కుమ్రం భీం ప్రాజెక్టు (అడ ప్రాజెక్ట్)కు ఈ ఏడాది కూడా మరమ్మతులు చేయకపోవడంతో నీటి సామర్థ్యాన్ని తగ్గించాల్సి వస్తున్నది. మూడేళ్లుగా కట్టకు ఏర్పడిన పగుళ్లు పెరుగుతూ వస్తున్నాయి. మూడేళ్లుగా వర్షాకాలంలో ప్రాజెక్టు కట్ట కొట్టుకుపోకుండా.. వర్షపు నీరు నేరుగా కట్టపై పడకుండా పాలిథిన్ కవర్లు కప్పి ఉంచుతున్నారు. కానీ, ప్రాజెక్టు కట్టకు సన్నగామొదలైన పగుళ్లు.. క్రమంగా పెద్ద బీటలుగా మారుతున్నాయి. కట్టపై వేసిన తారు రోడ్డుకు సైతం బీటలు వస్తుండటం, కట్టకు రక్షణగా నిర్మించిన సైడ్ వాల్స్ వరద తాకిడికి ధ్వంసం కావడంతో క్రమంగా కట్ట బలహీనంగా మారుతున్నది. ప్రభుత్వం మాత్రం మరమ్మతుల కోసం నిధులు కేటాయించడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. దీంతో ప్రాజెక్టు మనుగడకే ముప్పు వాటిల్లే అవకాశమున్నది. ఈ ప్రాజెక్టు ఎంతోకాలం నిలువదేమోనన్న సందేహాలు కలుగుతున్నాయి.

**నివేదికలు పంపినా..!**

అడ ప్రాజెక్ట్ మరమ్మతులకు నోచుకోవడం లేదు. ప్రాజెక్టు మరమ్మతులకు రూ. 5 కోట్లు అవసరమవుతాయని నీటి పారుదల శాఖ అధికారులు ప్రభుత్వానికి నివేదించినప్పటికీ ఎలాంటి స్పందన రావడం లేదు. గత వానకాలంలో ప్రాజెక్టులోకి వరద రాగా, ఎప్పటికప్పుడు గేట్లు ఎత్తి వదిలేయడం వల్ల ఆనకట్ట తాత్కాలికంగా నిలిచింది. కట్ట మట్టి కొట్టుకుపోకుండా ప్లాస్టిక్ కవర్లు కప్పి అధికారులు రక్షించే చర్యలు తీసుకున్నారు. కానీ రోజులు గడిచిన కొద్దీ కట్ట కుంగిపోతూనే ఉన్నది. వచ్చే వానకాలం నాటికి ప్రాజెక్టు పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

**డెడ్‌స్టోరేజీకి..!**

అడ ప్రాజెక్టు మరమ్మతులకు సర్కారు నిధులు మంజూరు చేయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు కింద 5 వేల ఎకరాలకు మాత్రమే సాగు నీరు అందుతున్నది. ఇక ప్రాజెక్టు కట్ట కూలిపోతే నీటిని నిల్వ చేసే అవకాశాలు తక్కువ.. ఇక అప్పుడు పంటలు సాగు చేయడం కష్టమేనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఎండలు దంచికొడుతుండగా.. మరికొన్ని రోజుల్లో ప్రాజెక్టు డెడ్‌స్టోరేజీకి చేరుకునే అవకాశమున్నది. అదే జరిగితే ఇబ్బందులు తప్పవని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

## ఉపాధి కూలీల ముఖాలకు 'పౌడర్'

- ఉపాధి హామీ హాజరులో సాంకేతిక సమస్యలకు చెక్ పెట్టిన ఫీల్డ్ అసిస్టెంట్



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం):**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీల హాజరు నమోదు కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఫేస్ అథెంటికేషన్' (ముఖం గుర్తింపు) ప్రక్రియ, క్షేత్రస్థాయిలో సాంకేతిక సవాళ్లను ఎదుర్కొంటోంది. సరైన వెలుతురు లేకపోవడం లేదా ముఖం సరిగ్గా గుర్తింపు రాకపోవడంతో ఎంతోమంది కూలీలు పని ప్రదేశానికి వచ్చినా, హాజరు పడక నిరాశతో వెనుదిరగాల్సిన పరిస్థితి ఉండేది. ఈ సమస్యకు కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం జామిని గ్రామంలోని ఫీల్డ్ అసిస్టెంట్ బాబు, ఒక వినూత్న పరిష్కారాన్ని కనుగొని అందరినీ ఆశ్చర్యపరిచారు. సాంకేతిక సమస్య వల్ల కూలీలు ఇబ్బంది పడకూడదని భావించిన ఫీల్డ్ అసిస్టెంట్ బాబు, అత్యంత సరళమైన పద్ధతిని అమలు చేశారు. ముఖం సరిగ్గా డిజిటల్ కెమెరాలో రికార్డు కాని కూలీల ముఖాలకు కొంచెం 'టాల్కం పౌడర్'ను అప్లై చేయడం ప్రారంభించారు. ఇలా పౌడర్ పూయడం వల్ల ముఖంలోని కనురెప్పలు, కళ్ళు, ఇతర ప్రత్యేకతలు కెమెరాకు స్పష్టంగా కనిపిస్తూ, ముఖ గుర్తింపు ప్రక్రియ తక్షణమే పూర్తవుతోంది. గతంలో ఫేస్ రికగ్నిషన్ కోసం గంటల తరబడి శ్రమించినా ఫలితం లేక ఇబ్బంది పడ్డ కూలీలు, ఇప్పుడు ఈ పౌడర్ ట్రిక్‌తో క్షణాల్లో హాజరు నమోదవుతుండటంతో ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కూలీలకు పని దినాలు తగ్గకుండా చూడటమే కాకుండా, పని వేళల్లో విలువైన సమయాన్ని ఆదా చేస్తున్న బాబును గ్రామస్తులు, తోటి సిబ్బంది అభినందిస్తున్నారు. ఉపాధి హామీ పనుల్లో హాజరును పూర్తిగా ఆన్‌లైన్ ఫేస్ అథెంటికేషన్ ద్వారానే నమోదు చేయాలని ప్రభుత్వం నిబంధన విధించిన నేపథ్యంలో, క్షేత్రస్థాయిలో ఇలాంటి ఆచరణాత్మకమైన ఆలోచనలు అమలు కావడం అభినందనీయమని స్థానికులు కొనియాడుతున్నారు. బాబు చూపిన ఈ చిన్న ఉపాయం, సాంకేతిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న ఇతర గ్రామాల సిబ్బందికి కూడా ఒక మంచి మార్గదర్శిగా మారింది.

## తెలంగాణపై అవమానకర వ్యాఖ్యలు చేయడం తగదు

- ప్రధాని మోదీ, ఎంపీ తేజస్వీ క్షమాపణ చెప్పాలి
- మాజీ మంత్రి జోగు రామన్న డిమాండ్
- మోదీ, తేజస్వీ దిష్టిబొమ్మలు దహనం



**ఆదిలాబాద్ ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం):**
పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చ జరుగుతున్న సమయంలో తెలంగాణపై అవమానకర వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్యపై మాజీ మంత్రి జోగు రామన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ విషం చిమ్మడాన్ని నిరసిస్తూ శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి కలెక్టర్ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లారు. అనంతరం ప్రధాని మోదీ, తేజస్వీ సూర్య దిష్టిబొమ్మలు దహనం చేశారు. అనంతరం జోగు రామన్న మాట్లాడుతూ.. తెలంగాణ బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు 16 మంది ఉండి కూడా అభ్యంతరం చెప్పకపోవడం సిగ్గు చేటన్నారు. తెలంగాణ ప్రజలను అవమానించే వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. బీజేపీ నాయకులు ఎంపీ, ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రెండు జాతీయ పార్టీలు పార్లమెంట్‌లో మహిళా బిల్లుని ఆమోదం తెలుపకుండా అవమానించారన్నారు. తక్షణం మహిళా సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీజేపీ ప్రభుత్వం మహిళల నుంచి తగిన మూల్యాన్ని చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అజయ్, నారాయణ, గంద్రత్ రమేశ్, యూనిస్ అక్బాని, సాజీదొద్దీన్, మెట్టు ప్రహాద్, దాసరి రమేశ్, అన్నెల వసంత్, సలీం, దమ్మా ల్, కొండ గణేశ్, పందిరి భూమన్న, ప్రమోద్, కాస్తల ప్రేమల, పర్వీన్, కరుణ, ఉమా, తన్వీర్, అనిల్ కంబ్లె, సూర్య ప్రకాశ్, దివిటి రాజు పాల్గొన్నారు.






# రోగులను పలకరించి.. యోగక్షేమాలు తెలుసుకొని..!



- ఉట్నూర్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆకస్మిక పర్యటన
- పలకరింపులు, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న ప్రజాప్రతినిధి
- ఎండల వేళ రోగులకు కొండంత అండగా..
- సేవల్లో రాజీ వద్దు.. మెరుగైన వైద్యం అందించాలి

**ఉట్నూర్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం):** రాజకీయాలకు అతీతంగా, ప్రజాసేవలో తనదైన ముద్ర వేస్తున్నారు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్. పదవి బాధ్యతను పక్కన పెట్టి, ఒక మనిషిగా రోగి బాధను పంచుకోవడానికి ఆయన చేసిన ప్రయత్నం అందరినీ ఆకట్టుకుంది. శనివారం రాత్రి వేళ ఉట్నూర్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని ఎమ్మెల్యే ఆకస్మికంగా సందర్శించారు.

**రోగి పక్కన కూర్చుని.. ఆత్మీయ పలకరింపు..**

సాధారణంగా నాయకుల సందర్శన అంటే హడావిడి, ఫోటో షూట్లు ఉంటాయి. కానీ, ఎమ్మెల్యే బొజ్జు పటేల్ తీరు అందుకు భిన్నంగా కనిపించింది. ఆసుపత్రిలోని వార్డుల్లోకి అడుగుపెట్టిన ఆయన, నేరుగా రోగుల పక్కకు వెళ్లారు. మంచం మీద పడుకున్న రోగుల వద్ద కూర్చుని, వారి ఆరోగ్యం ఎలా ఉంది? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. తీవ్ర ఎండల కారణంగా ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో జ్వరాలు, ఇతర ఆరోగ్య సమస్యలతో జనం అల్లాడుతున్నారు. ఆ కష్టాన్ని గుర్తించిన ఎమ్మెల్యే, ఒక్కో రోగిని పలకరిస్తూ "భయం వద్దు.. త్వరగా కోలుకుంటారు" అని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వచ్చి తన యోగక్షేమాలు అడగడంతో రోగులు, వారి కుటుంబ సభ్యులు కొంత ఊరట పొందారు.

**సౌకర్యాలపై ఆరా.. వైద్యులకు ఆదేశాలు...**

కేవలం రోగులను పలకరించడమే కాకుండా, ఆసుపత్రిలోని మౌలిక వసతులపై ఎమ్మెల్యే దృష్టి సారించారు. వార్డులన్నీ కలియతిరుగుతూ, రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలను, మందుల కొరతను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడి వైద్యులతో మాట్లాడిన ఎమ్మెల్యే, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అత్యుత్తమ వైద్యం అందించాలని స్పష్టం చేశారు. ఎండల తీవ్రత దృష్ట్యా ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య పెరుగుతున్నందున, సిబ్బంది అప్రమత్తంగా ఉండి, విధుల్లో ఏమాత్రం నిర్లక్ష్యం వహించకూడదని హెచ్చరించారు. ప్రజల ప్రాణాలను కాపాడటంలో వైద్యులు, సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని, వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి, వారికి మెరుగైన వైద్య సేవలు అందించేలా చూడటమే తన ప్రధాన ఉద్దేశమని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆకస్మిక సందర్శన, రోగులతో ఆయన ప్రవర్తించిన తీరు స్థానికంగా అందరి ప్రశంసలు అందుకుంది.

# మంత్రి సీతక్కపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు



- ఖానాపూర్‌లో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఘాటు వ్యాఖ్యలు..
- అంగన్‌వాడీలకు సెల్‌ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే
- బీఆర్ఎస్ నాయకులపై విమర్శల వర్షం

**ఖానాపూర్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అంగన్‌వాడీ టీచర్ల పాత్ర కీలకమని, అటువంటి వారిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు, స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం ఖానాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ టీచర్ల సెల్‌ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఖానాపూర్, పెంబి, కడెం మరియు దస్తూరాబాద్ మండలాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లకు అత్యాధునిక సెల్‌ఫోన్లను పంపిణీ చేశారు. అంగన్‌వాడీల పనితీరును డిజిటలైజ్ చేయడంలో ఈ ఫోన్లు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ రాజకీయంగా కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర మంత్రి సీతక్కపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. "మంత్రి సీతక్క ఒక ఆదివాసీ బిడ్డ. గిరిజన ప్రాంతాల్లో, ముఖ్యంగా గ్రామాల్లో గర్భిణీ స్త్రీలకు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడంలో ఆమె అహర్నిశలు కృషి చేస్తున్నారు. అటువంటి నాయకురాలిపై బురద జల్లడం ప్రతిపక్షాలకు తగదు," అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీతక్క జిల్లా ఇంచార్జీ మంత్రి ఉన్న సమయంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్ నాయ కులు గత పదేళ్ల తమ పాలనలో రాష్ట్రాన్ని ఎలా దోచుకున్నారో ప్రజలందరికీ తెలుసని, తమలాగే అందరూ ఉంటారని అనుకో వడం వారి మూర్ఖత్వమని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు ఇష్టానుసారంగా ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. మహిళా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అనేక పథకాలను ప్రవేశపెడుతున్నారని, ప్రభు త్వ పారదర్శక పాలనను ఓర్వలేకనే ప్రతిపక్షాలు ఇటువంటి అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారం మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ భూమేష్, వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోనికేని దయానంద్, పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ నిమ్మల రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ రాజురా సత్యం, నాయకులు జంగిలి శంకర్, గుగ్లావత్ రాజేందర్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
తెలుగులో తప్పులు లేకుండా రాయగలిగి సామాజిక స్పృహతో స్పందించే ఉత్సహం, అవినీతి, అక్రమాలు వెలికితీసే ధైర్యం, ప్రశ్నించే తత్వం ప్రజా సమస్యలను వెలికితీసి పాత్రికేయ వృత్తిలో రాణించాలనే ఆసక్తి మీలో ఉందా.. ఆ అవకాశాన్ని ప్రభాత సమాచారం దినపత్రిక కల్పిస్తుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలోని మండల కేంద్రాల్లో, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో విలేకరులుగా పనిచేసేందుకు ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
సయ్యద్ కరీం, ఎడిటర్ - ప్రభాత సమాచారం తెలుగు దినపత్రిక
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY



# రైతులకు అండగా ప్రభుత్వం

- ఖానాపూర్ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
- క్వింటాల్‌కు రూ. 2400 మద్దతు ధర
- దళారుల ప్రమేయం లేకుండా విక్రయించాలని రైతులకు పిలుపు

**ఖానాపూర్, ఏప్రిల్ 18 (ప్రభాత సమాచారం):** రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, అందులో భాగంగానే రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం ఖానాపూర్ మార్కెట్ యార్డులో ప్యాక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులు కష్టపడి పండించిన పంటకు సరైన ధర లభించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. మొక్కజొన్నకు క్వింటాల్‌కు రూ. 2400/- మద్దతు ధర కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. రైతులు తమ పంటను కేంద్రాల ద్వారానే విక్రయించి, గిట్టుబాటు ధర పొందాలని కోరారు.

**దళారులను నమ్మకండి..**

రైతులకు న్యాయమైన ధర అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కేంద్రాలను ఏర్పాటు చేసిందని, కాబట్టి రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. "రైతులు మధ్యవర్తులను (దళారులను) నమ్మి మోసపోవద్దు. ప్రభుత్వం నేరుగా పంటను కొనుగోలు చేస్తోంది. కాబట్టి ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలి," అని ఆయన సూచించారు.

పంటను విక్రయించేటప్పుడు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యతా ప్రమాణాలను పాటించాలని కూడా ఆయన రైతులకు సూచించారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఇటువంటి చర్యల వల్ల రైతులకు ఆర్థికంగా ఎంతో మేలు జరుగుతుందని, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెట్ కమిటీ బాధ్యులు, వివిధ పార్టీల నాయకులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు కొనుగోలు కేంద్రం ఏర్పాటు పట్ల సంతోషం వ్యక్తం చేశారు.